WWW.KALAMNIGHA.COM
కలం నిఘా
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 9 జనవరి 2025
సంపుటి: 14, సంచిక: 281 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ప్రభుత్వ స్థలంలో నేతల లే అవుట్

సమీపంలోని సర్వే నంబర్ వేసి దర్జాగా రిజిస్ట్రేషన్లు

- అన్ని తెలిసినా ఎమ్మార్వో మౌనంపై అనుమానాలు
- స్థానికుల ఫిర్యాదుతో ప్రభుత్వ స్థలంలో బోర్డు పెడతానని ఎమ్మార్వో హామీ

2



## 25 లక్షల ఆరోగ్య బీమా

ప్రకటించిన కాంగ్రెస్

- ఆప్ సీఎం అధికారిక నివాసం శీష్‌మహల్ అన్న బిజెపి
- పీఎం నివాసం రాజ్ మహల్ అన్న ఆప్ నేతలు
- వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

2



నదుల అనుసంధానానికి

## కేంద్ర సాయం కావాలి

ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు మోదీ

మోడీని ప్రశంసలతో ముంచెత్తిన చంద్రబాబు

2



మోదీ రాకతో రూ.2.10 లక్షల కోట్ల

## పెట్టుబడులు

7.5 లక్షల మందికి ఉపాధి: పవన్

సదుద్దేశం ఉంటే ఏదైనా సాధ్యమే: పవన్ కల్యాణ్

2

ప్రపంచస్థాయి నాయకుడు...

# ప్రధాని మోడీ

### చంద్రబాబు లక్ష్యాల పూర్తికి కేంద్రం అండగా నిలుస్తుంది: ప్రధాని



- రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు
- దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లలో ఒకటి విశాఖలో ప్రారంభం
- నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన
- ఆధునిక టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా మారనుంది
- 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి



**విశాఖపట్నం జనవరి 8 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ..మిగతా 2లో



తిరుపతిలో

# తొక్కిసలాట

### ఆరుగురు మృతి.. పలువురు అస్వస్థత

తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

భక్తుల రద్దీతో టీటీడీ నిర్ణయంలో మార్పు, తక్షణమే టోకెన్ల జారీకి నిర్ణయం

**తిరుపతి, జనవరి 8 (నిఘా న్యూస్):** తిరుపతిలో వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి చోటు చేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తోపులాట జరిగింది. తిరుపతిలోని మూడు ప్రాంతాల్లో భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకోగా, శ్రీనివాసం వద్ద తమిళనాడు సేలంకు చెందిన భక్తురాలు మృతి చెందారు. బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద ఉన్న కేంద్రంలో జరిగిన తోపులాటలో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారిని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరో ఇద్దరు భక్తులు మృతి చెందారు. మొత్తంగా తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందారు. అదే విధంగా సత్యనారాయణపురంలోని టోకెన్ల జారీ కేంద్రం వద్ద సైతం తోపులాట చోటు ..మిగతా 2లో

## గవర్నర్‌కు కిషన్ రెడ్డి ఫిర్యాదు



**హైదరాబాద్ జనవరి 8 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంపై దాడి ఘటనపై గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు కిషన్ రెడ్డి ఫిర్యాదు చేశారు. వందలాది కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ కార్యాలయంపై కర్రలు, రాళ్లతో దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడిలో బీజేపీ నాయకులు గాయపడ్డారని, రాజకీయ ప్రత్యర్థులను అధికార పార్టీ భయభ్రాంతులకు గురిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలన అందించేలా ప్రభుత్వానికి సూచించాలని కోరారు.

## సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జనవరి 8 (నిఘా న్యూస్):** ఎన్నికల్లో సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బుధవారం గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, ఆయన మృతికి సంతాపం తెలపడంతో పాటు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. పాతబస్తీలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్‌కు మన్మోహన్ సింగ్ పేరు పెట్టామన్నారు. జనవరి 26వ తేదీ నుంచి రైతు భరోసాతో పాటు కొత్త రేషన్‌కార్డులు కూడా అందించబోతున్నామని చెప్పారు. వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు అందించబోతున్నామని తెలిపారు. రైతులకు రూ.21 వేల కోట్ల ..మిగతా 2లో





కుంభమేళాలో...

## శ్రీవారి నమూనా ఆలయం

కుంభమేళాకు బయలుదేరిన శ్రీవారి కళ్యాణరథం

జెండా ఊపి ప్రారంభించిన టీటీడీ ఛైర్మన్

2



మహా కుంభమేళాకు 40 కోట్ల మంది

## భక్తుల హాజరు

50 రోజులపాటు 13 వేల రైళ్లు నడపాలని నిర్ణయం

9 రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్ల ఏర్పాటు

ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న కుంభమేళా

2

# కేసులు నాకో సమస్యే కాదు



### ఫార్ములా కేసులో పైసా అవినీతి జరగలేదు


2

- న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా
- రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి
- బీఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్ జనవరి 8 (నిఘా న్యూస్):** కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు ..మిగతా 2లో

కేటీఆర్ విచారణ...

## లాయర్‌తో కలిసి కుదరదన్న ధర్మాసనం



కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి

ఏసీబీ విచారణకు సహకరించాలని సూచన

2

మే ఒకటి నుండి...

కొత్త ఉద్యోగాలకు

## నోటిఫికేషన్లు

నేడు గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

12 వరకు అభ్యంతరాల స్వీకరణ

టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం



2



జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ

## జగన్ భరోసా

అన్యాయం చేసిన అధికారుల పేర్లను గుర్తుంచుకోండి

కూటమి ప్రభుత్వంపై మాజీ సిఎం జగన్ విమర్శల తూటాలు

**అమరావతి జనవరి 8 (నిఘా న్యూస్):** ఆరు నెలలకే కూటమి ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత కనిపిస్తున్నదని మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ అన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజా ప్రతినిధులతో మాజీ సీఎం వైయస్ జగన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను, మేనిఫెస్టోలో హామీలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబులా హామీలు ఇవ్వాలని కొందరు శ్రేయోభిలాషులు తనకు చెప్పారని, రాజకీయాల్లో ఉన్నప్పుడు వ్యక్తిత్వం, విశ్వసనీయత ఉండాలన్నారు. చంద్రబాబును నమ్మడమంటే. చంద్రముఖిని నిద్రలేపడమేనని. పులినోట్లో తల కాయపెట్టడమేనన్నారు.. చంద్రబాబుకూ, జగన్‌కూ మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కూటమి నాయకులు ఏ ఇంటికీ వెళ్లలేరని, వారికీ ఆ ధైర్యంకూడా ..మిగతా 2లో

## మే ఒకటి నుండి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు

హైదరాబాద్ జనవరి 8 (నిఘా న్యూస్): రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్‌లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు. ఇదిలావుంటే మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ పక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది. గురువారం గ్రూప్-3 'కీ' విడుదల చేయనుంది. రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ' విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని, ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్టు చెప్పారు.

## 25 లక్షల ఆరోగ్య బీమా ప్రకటించిన కాంగ్రెస్

న్యూఢిల్లీ జనవరి 8 (నిఘా న్యూస్): దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన క్రమంలో కాంగ్రెస్ ఢిల్లీ వాసులకు హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా 'జీవన్ రక్ష యోజన' అనే పథకాన్ని కాంగ్రెస్ ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ బుధవారం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. రాజస్థాన్‌లో తాము అధికారంలో ఉన్నప్పుడు ఇదే పథకాన్ని అమలుచేశామని గుర్తుచేశారు. ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా దీన్ని అమలుచేసినట్లు తెలిపారు. ఢిల్లీకి ఈ పథకం ఓ గేమ్‌ఛేంజర్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 'ప్యారీ దీదీ యోజన' పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదిలావుండగా.. దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం 70 శాసనసభ స్థానాలకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఇదిలావుంటే అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఢిల్లీ రాజకీయాలు వేడెక్కాయి. ఆప్, భాజపా ఏ వేదికా వదలకుండా విమర్శలు చేసుకుంటున్నాయి. ఈ సమయంలో 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను 'శీష్ మహల్' అంటూ భాజపా చేస్తోన్న విమర్శలను ఆప్ తిప్పికొడుతోంది. తాజాగా 'నిజాన్ని చూపిస్తాం' అంటూ ఆ పార్టీ సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ మీడియాను తీసుకొని ఆ అధికారిక నివాసం వద్దకు వెళ్లారు. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి, ఎంపీ అధికారాలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆప్ నేతలు మండిపడ్డారు. దాంతో సీఎం నివాసం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. ఆ అధికారిక నివాసంలోకి వెళ్లేందుకు ఆప్ నేతలకు అనుమతి లేదని పోలీసులు తేల్చిచెప్పారు. దానిలో భాగంగా బారికేడ్లు ఏర్పాటుచేశారు. భారీగా పోలీసులను మోహరించారు. 'ఎవరినీ లోపలికి అనుమతించ వద్దంటూ పైనుంచి ఆదేశాలు వచ్చాయని పోలీసులు చెప్పారు. ఈ పోలీసు చర్య భాజపాకు సంతోషాన్ని కలిగిస్తుంది' అని సౌరభ్ విమర్శించారు. తర్వాత సింగ్‌తో పాటు కొద్దిసేపు ధర్నాకు కూర్చొని.. ప్రధాని అధికారిక నివాసం ఉన్న లోక్‌కల్యాణ్ మార్గ్ వైపు వెళ్లారు. పీఎం నివాసం సమీపంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. మరోవైపు ఆప్‌నకు కౌంటర్‌గా భాజపా దిల్లీ సీఎం అధికారిక నివాసం వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది. దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. దీనికి కౌంటర్‌గా పీఎం నివాసాన్ని 'రాజ్ మహల్' అంటూ విమర్శలు చేస్తోంది.

## సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మొదటి పేజీ తరువాయి...

రుణమాఫీతో పాటు మొదటి ఏడాదిలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. తొలి ఏడాదిలోనే రూ.54 వేల కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేశామని సీఎం తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు రూ.500కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నందున ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## కేటీఆర్ విచారణ.. లాయర్‌తో కలిసి కుదరదన్న ధర్మాసనం

హైదరాబాద్ జనవరి 8 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఏసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి, విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

# ప్రపంచస్థాయి నాయకుడు ప్రధాని మోడీ

మొదటి పేజీ తరువాయి...

ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు.'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టామని ప్రధాని మోడీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా



ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030 లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ.'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే, అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీ రంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందు కుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోడీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోడీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాని ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు.

## నదుల అనుసంధానానికి కేంద్ర సాయం కావాలి

విశాఖపట్నం జనవరి 8 (నిఘా న్యూస్) మోదీ రాకతో రాష్ట్రానికి రూ.2.08 లక్షల కోట్ల పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విశాఖ వాసుల చిరకాల వాంఛ రైల్వే జోన్, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు వస్తోందని తెలిపారు. రూ.2.08 లక్షల కోట్లతో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నామని అన్నారు. విశాఖ బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ముందుగా ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉన్న పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సాహం, అభిమానం చూపిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మోదీ రోడ్ షో బ్రహ్మాండంగా జరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు మోదీ అని సీఎం కొనియాడారు. ఎన్నికల్లో 93 శాతం స్ట్రైకరేట్‌తో ఈసారి మనం గెలిచామని, ఇదే కాంబినేషన్ భవిష్యత్తులోనూ ఉంటుందని స్పష్టం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుందని, రాసిపెట్టుకోండంటూ ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ కృషి చేస్తున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన మోదీ నినాదాలు అని అన్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారని గుర్తు చేశారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి పథకాలు తెచ్చారని తెలిపారు. దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది: రైతులకు అండగా ఉండేందుకు పీఎం ఫసల్ బీమా యోజన కొనసాగిస్తున్నారని, సూర్యఘర్, కుసుమ్ ద్వారా సౌరవిద్యుత్‌ను



ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మోదీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోందని, 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటామని అభిప్రాయపడ్డారు. విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్న సీఎం, కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నామని, ముందుకెళ్తున్నామని చెప్పారు. మోదీ స్ఫూర్తితో ముందుకెళ్తున్నా: సూపర్‌సిక్స్ హామీలన్నీ అమలుచేసే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయని, రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా విశాఖ మారడం ఖాయమని స్పష్టం చేశారు. అరకు కాఫీని మోదీ బాగా ప్రచారం చేస్తున్నారని, ఆయనని స్ఫూర్తిగా తీసుకుని నిత్యం ముందుకెళ్తానని తెలిపారు. త్వరలో అమరావతికి రావాలని మోదీని కోరుతున్నామని చెప్పారు. నదుల అనుసంధానం తమ లక్ష్యమని, కేంద్రం సాయం కావాలని కోరారు. సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారు: ఏ సమస్య చెప్పినా మోదీ వెంటనే అర్థం చేసుకుంటారని సీఎం చంద్రబాబు తెలిపారు. వెంటనే పనులు జరిగేలా మోదీ చొరవ చూపిస్తారని అన్నారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతగా చొరవ చూపించలేదని కొనియాడారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదని అన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. మనదేశానికి సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారని ప్రశంసించారు. మోదీ సారథ్యంలో భారత్ ప్రగతిని ప్రపంచమంతా గమనిస్తోందని గుర్తు చేశారు.

## మోదీ రాకతో రూ.2.10 లక్షల కోట్ల పెట్టుబడులు

విశాఖపట్నం జనవరి 8 (నిఘా న్యూస్): భారత్‌ను గొప్ప దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సదుద్దేశం, సదాశయం ఉంటేనే ఏదైనా సాధ్యమేనని పేర్కొన్నారు. మోదీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఏకతాటిపై నడిపిస్తున్నారని కొనియాడారు. విశాఖలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ఆత్మనిర్భర్, స్వచ్ఛభారత్ నినాదాలతో మోదీ ప్రజల మనసు గెలుచుకున్నారని పవన్ అన్నారు. నాలుగోసారి సీఎం పదవి చేపట్టిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రావాలని ప్రజలు బలంగా కోరుకున్నారని తెలిపారు. మోదీ రాకతో రాష్ట్రానికి రూ.2.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తున్నాయని పవన్ వెల్లడించారు. పీఎం సడక్ యోజన ద్వారా గ్రామాలకు కూడా రోడ్లు వేస్తున్నామని అన్నారు. అన్ని ప్రాంతాలూ అభివృద్ధి చెందాలనేది మోదీ ఆశయమన్న పవన్ కల్యాణ్, ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో రాష్ట్రం అంధకారంలో కూరుకుపోయిందని తెలిపారు. అభివృద్ధి అంటే ఆంధ్రా అని చెప్పుకునేలా చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో వెలుగులు నింపుతున్న మోదీకి అన్ని వేళలా అండగా ఉంటామని పవన్ కల్యాణ్ అన్నారు. బహిరంగ సభకు ముందు విశాఖకు వచ్చిన ప్రధాని మోదీకి గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎంలు రోడ్‌షో నిర్వహించారు.

# తిరుపతిలో తొక్కిసలాట

మొదటి పేజీ తరువాయి...

చేసుకుంది. మొత్తంగా అస్వస్థతకు గురై రుయా ఆస్పత్రిలో 20 మంది, స్విమ్స్‌లో 9 మంది చేరారు. భక్తుల రద్దీతో టీటీడీ నిర్ణయంలో మార్పు: భక్తుల రద్దీతో టీటీడీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తక్షణమే టోకెన్ల జారీకి నిర్ణయించారు. భక్తులు భారీగా తరలిరావడంతో టోకెన్ల జారీ ప్రారంభించామని టీటీడీ ఈవో అన్నారు. భక్తుల రద్దీని అదుపు చేసేందుకు అధికారులు శ్రమిస్తున్నారు. అన్ని కేంద్రాల వద్దకు అదనపు బలగాలను తరలించారు. ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం: కాగా వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు రోడ్లపై గుమికూడకుండా సిబ్బంది పార్కులో ఉంచారు. పద్మావతి పార్కు నుంచి భక్తులను క్యూలైన్లలోకి వదిలారు. భక్తులను క్యూలైన్లలోకి వదిలే సమయంలో ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయకపోవడంతో తోపులాట జరిగింది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద షెడ్లు వేసి భక్తులను ఉంచారు. సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి: తిరుపతి తోపులాటలో భక్తుల మృతిపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న సీఎం చంద్రబాబు, టీటీడీ అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుంటున్నారు. అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని, ఘటనాస్థలంలో సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు: కాగా ఈ నెల 10, 11, 12 తేదీల్లో వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల జారీకి టీటీడీ ఏర్పాట్లు చేసింది. రోజుకు 40 వేల చొప్పున 3 రోజుల్లో 1.2 లక్షల టోకెన్లను టీటీడీ అధికారులు జారీ చేయనున్నారు. దీంతో వైకుంఠ ద్వార సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. గురువారం ఉదయం 5 గంటలకు దర్శన టికెట్లను జారీ చేస్తామని టీటీడీ ప్రకటించడంతో తమిళనాడు, కర్ణాటక, తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు తిరుపతిలోని స్థానికులు తరలివచ్చారు. టీటీడీ ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రాలలో సాయంత్రం నుంచి భక్తులు వేచి ఉన్నారు. భారీగా భక్తులు తరలిరావడంతో క్యూ లైన్లలోకి ప్రవేశించే సమయంలో తోపులాటలు చోటు చేసుకున్నాయి. సాయంత్రం కేంద్రాల వద్ద బారులు: పోలీసులు భక్తులను వరుస క్రమంలో పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. మూడు రోజులకు సంబంధించి 1.20 లక్షల టోకెన్లను జారీ చేస్తున్నట్లు టీటీడీ ఇప్పటికే ప్రకటించింది. నగరంలోని శ్రీనివాసం, విష్ణునివాసం, రామచంద్ర పుష్కరణి, అలిపిరి భూదేవి కాంప్లెక్స్, ఎమ్మార్ పల్లి జడ్పీ హైస్కూల్, బైరాగిపట్టెడ రామానాయుడు హైస్కూల్, సత్యనారాయణ పురం జడ్పీ హైస్కూల్, ఇందిరా మైదానం కేంద్రాలలో టికెట్లు జారీ చేయనున్నారు.

## కేసులు నాకో సమస్యే కాదు

మొదటి పేజీ తరువాయి...

హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని, మెత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ '2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని, నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు. ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని, అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని, కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ, పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.



## మహా కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తుల హాజరు

న్యూఢిల్లీ జనవరి 8 (నిఘా న్యూస్): ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న జరుగనున్న మహా కుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. యాత్రికులు, భక్తులను చేరవేసేందుకు రైల్వే శాఖ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. 50 రోజులపాటు 13 వేల రైళ్లు నడపాలని నిర్ణయించింది. వీటిలో పది వేలు రెగ్యులర్ సర్వీసులు కాగా, మూడు వేలు ప్రత్యేక రైళ్లు. మేళా జరగడానికి 2-3 రోజుల ముందు, ఆ తర్వాత 2-3 రోజుల వరకు రైళ్లు నడుస్తాయి. అలాగే పవిత్ర పుణ్యక్షేత్రాలను కలుపుతూ 560 రింగ్ రైళ్లు నడుపనుంది. ప్రయాగరాజ్- అయోధ్య- వారాణసీ- ప్రయాగ్‌రాజ్, ప్రయాగరాజ్- సంగమ్ ప్రయాగ్- జాన్‌పూర్- ప్రయాగ్- ప్రయాగరాజ్, గోవింద్‌పురి-ప్రయాగరాజ్-చిత్రకూట్-గోవింద్‌పురి, ర%ఖు%స్సీ-గోవింద్‌పురి- ప్రయాగరాజ్- మాణిక్‌పూర్- చిత్రకూట్ మార్గాల్లో వీటిని నడుపుతారు. ప్రయాగరాజ్ ప్రాంతంలోని మొత్తం 9 రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్లను కూడా రైల్వే ఏర్పాటు చేస్తోంది. భక్తులు లక్షలాదిగా తరలిరానున్న నేపథ్యంలో రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), రాష్ట్ర రైల్వే పోలీసుకు చెందిన 18 వేల మందికిపైగా సిబ్బందిని మోహరిస్తున్నట్లు ఉత్తర మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రయాణికులకు వైద్య సేవలు అందించడానికి ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సంట్రేటర్లు, ఈసీజీ యంత్రాలతో ప్రయాగరాజ్ జంక్షన్‌లో అబ్జర్వేషన్ రూంను ఏర్పాటు చేశామన్నారు. కాగా మహాకుంభమేళాకు ఆదివారం బాంబు బెదిరింపు వచ్చింది. ఉగ్ర దాడిచేస్తానని, వెయ్యి మందిని చంపుతానని సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఆయుషకుమార్ జైస్వాల్‌ను మహాకుంభ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇతడు విద్యార్థి. బిహార్‌లోని షాదీజంగ్ వాసి. ఇన్‌స్టాగ్రాంలో నాసిర్ పఠాన్ అనే నకిలీ పేరుతో ఈ బెదిరింపు పోస్టు పెట్టి నేపాల్ పారిపోయాడు. తన పక్కింటిలోని నాసిర్ పఠాన్‌ను ఇరికించేందుకే ఆయుష్ ఆ పేరుతో పోస్టు పెట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

## ప్రభుత్వ స్థలంలో నేతల లే అవుట్

హైదరాబాద్ జనవరి 8 (నిఘా న్యూస్): మేడిపల్లి గ్రామ పరిధిలో గల సర్వే నెంబరు 62/1లో గల 2355 గజాల ప్రభుత్వ స్థలంలో కబ్జాదారులు లేఅవుట్ ను సృష్టించారు. ఆ స్థలాన్ని ప్లాట్లుగా చేసి అమ్మకానికి పెట్టడంతో అవినీతికి రారాజుగా నిలిచిన అధికారులు రిజిస్ట్రేషన్ సైతం చేశారు. కబ్జాదారులు స్థానిక నేతల తో కలిసి సదురు స్థలానికి కాంపౌండ్ వాల్ నిర్మించారు. ఈ వ్యవహారంపై ఉస్మానియా జేఏసీ నేత శంకర్ మేడిపల్లి ఎమ్మార్వో ని కలిసి వాస్తవ పరిస్థితులను వివరించారు. దీనితో అన్ని తెలిసిన ఎమ్మార్వో గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రభుత్వ స్థలంలో బోర్డుని పెడతామని హామీ ఇచ్చారు. ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి ప్రభుత్వ స్థలం రిజిస్ట్రేషన్ల పై ఆరా తీయగా సదరు రిజిస్ట్రేషన్ నా హయాంలో జరగలేదని కరా ఖండిగా చెప్పిన నారపల్లి సబ్ రిజిస్ట్రార్. అయినా డాక్యుమెంట్ లో గవర్నమెంట్ సర్వే నంబర్ లేదని వెల్లడి. కాగా ఈ కబ్జాల వ్యవహారానికి రెవెన్యూ అధికారుల దర్శకత్వం వహించగా మున్సిపల్ నేతలు నిర్మాతలుగా వ్యవహరించాలని ఆరోపణలు ఉన్నాయి. హైడ్రా అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని శంకర్ విజ్ఞప్తి చేశారు.

## కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం

తిరుమల జనవరి 8 (నిఘా న్యూస్): తిరుమల శ్రీవారి ఆలయం వద్ద నుంచి ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు శ్రీవారి కళ్యాణరథం బయలుదేరింది. కల్యాణ రథంకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు , అదనపు ఈవో వెంకయ్య చౌదరి జెండా ఊపి ప్రయాగ్‌రాజ్‌కు కళ్యాణరథాన్ని పంపారు. ఈ సందర్భంగా అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ మహా కుంభ మేళా నేపథ్యంలో యూపీలోని ప్రయాగ్ రాజ్‌లో 2.5 ఎకరాల్లో శ్రీవారి నమూన ఆలయాన్ని ఏర్పాటు చేశామని, ఈ నెల 13వ తేదీ నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు భక్తులకు స్వామి వారీ దర్శనం కల్పిస్తామని అన్నారు. నమూనా ఆలయంలో స్వామి వారికీ నిత్య కైంకర్యాలు నిర్వహిస్తామని, జనవరి 18, 26, ఫిబ్రవరి 3,12వ తేదీల్లో శ్రీవారికి ప్రత్యేక కళ్యాణోత్సవ సేవను నిర్వహిస్తామన్నారు. డిప్యుటేషన్‌పై 150 మంది సిబ్బందిని ప్రయాగ్‌లో నియమించామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం కల్పిస్తామని ఈవో వెంకయ్య చౌదరి వెల్లడించారు.

## జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ జగన్ భరోసా

మొదటి పేజీ తరువాయి...

లేదన్నారు. మరోవైపు బాదుడే బాదుడు కనిపిస్తోందన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందన్నారు.. నాయకులంతా యాక్టివ్‌గా ఉండాల్సిన సమయం వచ్చేసిందన్నారు. తాను కూడా జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యనటకు వస్తానని. ప్రతి వారం మూడు రోజులు ఒక పార్లమెంటులో విడిచేస్తానన్నారు. ఇక, కార్యకర్తల విషయంలో ఇంతవరకూ ఒకలా చూశాం. ఇకపై మరోలా చూస్తాం అంటూ వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మనంకూడా కొంత నేర్చుకోవాల్సి ఉంది. జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ భరోసాగా ఉంటాం అని హామీ ఇచ్చారు. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం. మీపై అన్యాయాలు చేసిన వారి పేర్లు గుర్తుపెట్టుకోండి. వారిని చట్టంముందు ఖచ్చితంగా నిలబెడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. ఖచ్చితంగా కార్యకర్తలకు అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు వైఎస్ జగన్. మనం ప్రతి మూడునెలలకూ విద్యాదీవెన కింద చెల్లించాం.కానీ, ఇప్పుడు విద్యాదీవెన, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. ఆరోగ్యశ్రీకింద వేయి ప్రొసీజర్లను 3300 వరకూ పెంచి గొప్పగా అమలు చేశాం.8 నెలల కాలంలోనే 3 వేల కోట్లు ఆరోగ్యశ్రీకి బకాయి పెట్టారని మండిపడ్డారు. ఇంటివద్దకే డోర్‌డెలివరీ పరిపాలన నుంచి తిరిగి టీడీపీ నాయకుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.. మనం ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది.. నాయకులంతా యాక్టివ్‌గా ఉండాల్సిన సమయం వచ్చేసిందన్న వైసీపీ అధినేత వైఎస్ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.

# ఎస్ఎఫ్ఐ నుండి పుప్పాల నాగరాజు బహిష్కరణ

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్



**వైరా, జనవరి 8 (నిఘా న్యూస్):** ఎస్ఎఫ్ఐ నుండి పుప్పాల నాగరాజు బహిష్కరించామని, పుప్పాల నాగరాజుకు ఎస్ఎఫ్ఐకు ఎలాంటి సంబంధం లేదని బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా పుప్పాల నాగరాజు అనే వ్యక్తి గతంలో ఎస్ఎఫ్ఐ సంఘంలో పనిచేసిన పరిచయాలతో వైరా నియోజకవర్గ కేంద్రంగా పలువురి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని, ఎస్ఎఫ్ఐ సంఘం పేరుతో పుప్పాల నాగరాజు ఎవరి వద్దకు వచ్చినా స్పందించవద్దని అతనికి ఎస్ఎఫ్ఐ సంఘానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయిశేషు, వైరా డివిజన్ ఇంచార్జ్ దొంతబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**చిలుకానగర్, జనవరి 8 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా 33/11 కె.వి.బోడుప్పల్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చిలుకానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్ ఈస్ట్ బాలాజీ హిల్స్, పద్మావతి కాలనీ, నార్త్ బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, సూర్య హిల్స్, నవోదయ కాలనీ, హేమా నగర్, న్యూ హేమా నగర్, కుమ్మరి కుంట, న్యూరామ్ నగర్, మేక్ డోల్ కాలనీ, తిరుమల మెడోస్, రెడ్డి కాలనీ, గాయత్రి హిల్స్, సప్తగిరి కాలనీ, మల్లయ్య నగర్ వాసవి నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అవినీతి లేని సమాజాన్ని నిర్మిద్దాం

## సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్



**పంజాగుట్ట, జనవరి 8 (నిఘా న్యూస్):** అవినీతి లేని సమాజాన్ని నిర్మించేందుకు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ కృషి చేయాలని సంస్థ సలహాదారులు, ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ అన్నారు. గురువారం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలని, మెరుగైన సమాజం కోసం కృషి చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి, పట్టణ స్థాయి వరకు అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. ప్రశ్నించే విధానంతోనే మెరుగైన సమాజం ఏర్పడుతోందని అన్నారు. సమాజంలో మార్పు కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న వినూత్న కార్యక్రమాలు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ రాజేంద్ర పల్నాటి, సలహాదారులు అశోక్ కుమార్, మహిళా బృందం డా. స్రవంతి, డా. స్నిగ్ధ, గీతారెడ్డి, హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, కోర్ కమిటి సభ్యులు కొమటి రమేశ్ బాబు, ధ్యేవనపల్లి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యాలకు ప్రతీక ఉర్సు ఉత్సవం

## ఉర్సు మహొత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్



**శేరిలింగంపల్లి, జనవరి 8 (నిఘా న్యూస్):** ముస్లిం సోదరులు ఆరాధ్య దైవంగా భావించే ప్రముఖ ప్రసిద్ధి గాంచిన "ఖ్వాజ గరీబ్ నావజ్" దర్గా ఉత్సవానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన గంధం, చాదర్ నెహ్రూనగర్ కమిటీ హాల్ వద్ద నుండి ఊరేగింపుగా భక్తి శ్రద్ధలతో మొదలై దర్గా వరకు చేరుకుని "ఖ్వాజ గరీబ్ నావాజ్" బాబాకు కార్పొరేటర్ సమర్పించారు. అనంతరం దర్గాను దర్శించి చాదర్, పూల మాలలు కప్పి ముస్లిం పెద్దలచే ప్రత్యేక ప్రార్థనలు చేసారు. దర్గా నిర్వాహకులు కార్పొరేటర్ ను సత్కరించారు. ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవం మత సామరస్యాలకు ప్రతీక అని, అందరు కలిసికట్టుగా ఉండి ప్రశాంతమైన వాతావరణంలో ఉర్సు ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రజాక్, దస్తగిర్, ఖాజా, రియాజ్, నవాజ్, జానీ, ఇజాజ్, ఈల్యాస్, నూర్, అబ్దుల్ గని, యూనుస్, ఇన్ఫాన్, ముసలయ్య, రవి, వెంకటేష్, సత్యనారాయణ, సైదులు, మహిళలు దివ్య, నిరూప స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి మంచినీరు

## జలమండలి అధికారులతో సమీక్ష ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, జనవరి 8 (నిఘా న్యూస్):** ఈనెల 20వ తేదీ లోపు బొల్లారం, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన నూతన రిజర్వాయర్ల ద్వారా మంచినీటి సరఫరా ప్రారంభించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులు, మున్సిపల్ చైర్మన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలోని ఓఆర్ఆర్ పరిధిలోగల మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు పైప్ లైన్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో రెండు మిలియన్ లీటర్ల సామర్థం గల రెండు రిజర్వాయర్లు, పంప్ హౌస్ పనులు పూర్తయ్యాయని, త్వరలో మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ, లాలాబావి కాలనీ, బంధం కొమ్ములలో మూడు రిజర్వాయర్లు పూర్తయ్యాయని, 20వ తేదీ లోపు మంచినీటి సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. బొల్లారం పారిశ్రామికవాడలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టడం జరిగిందని తెలిపారు. ఓ ఆర్ ఆర్ అవతల బొల్లారం మున్సిపల్ పరిధిలోని నూతన గృహాలకు, అపార్ట్మెంట్లకు సైతం మంచినీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అమీన్పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపల్ పరిధిలో అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు మున్సిపాలిటీల నుండి ఐదు కోట్ల 40 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కొల్లూరు, ఉస్మాన్ నగర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇప్పటికే 15 వేల మంది లబ్ధిదారులు నివసిస్తున్నారని, ఇందుకు అనుగుణంగా సమస్యలు లేకుండా మంచినీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. నూతన రిజర్వాయర్ల ఏర్పాటుకు స్థలాలను ఎంపిక చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవిలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి ఎద్దడి పేరుతో ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జలమండలి డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్స్ శ్రీధర్, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జలమండలి జనరల్ మేనేజర్ సుబ్బారాయుడు, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డీజీఎంలు చంద్రశేఖర్ శివ, సోమిరెడ్డి, బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు మహదేవరెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పాకాలలో కిషోరి వికాసంపై శిక్షణ

## జ్యోతి ప్రజ్వలన చేసిన జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి



**చంద్రగిరి, జనవరి 8 (నిఘా న్యూస్):** పాకాల మండలంలో కిషోరి వికాసం పై చంద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లకు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు, ఏ.ఎన్.ఎం,నోడల్ టీచర్,లెక్చరర్ లకు,వెలుగు సిబ్బందికి,అంగన్వాడీ వర్కర్స్, టీచర్స్ లకు పాకాల మండలం వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జరిగిందని ఐసీడీఎస్ సూపర్వైజర్స్ డి.కిరణ్మయి, జి.కృష్ణవేణి పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కిషోరి వికాసం గురించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిషోరీ వికాసం శిక్షణా కార్యక్రమం ఉద్దేశం,లక్ష్యాలు, బాలల హక్కులు, బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 నిబంధనలు, కౌమార దశ, రక్తహీనత, రుతుక్రమ పరిశుభ్రత, బాలల అక్రమ రవాణా స్వయం సహాయక బృందాలు, పంచాయతీరాజ్ పాత్ర, కిషోర బాలలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడి మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు.వీరు సామాజిక రుగ్మతల నుంచి బయటపడే విధంగా, అన్ని శాఖలు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. కిషోర బాలలు మంచి మార్గం వైపు నడిచే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలియజేశారు. యుక్త వయసు పిల్లలు సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుదారి పడుతున్నారని వారిని సరి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో పాలుపంచుకోవాలని,బాల హిత గ్రామపంచాయతీలను తయారు చేయాలని శిక్షణ కార్యక్రమంలో తెలిపారు. పంచాయితీ స్థాయిలో బాలల సమూహాలను ఏర్పరిచి అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్స్ డి.కిరణ్మయి, జి.కృష్ణవేణి, ఈ.ఓ.పీ.ఆర్.డి.శశిరేఖ, ఎం.ఈ.ఓ బాబ్జీ, ఏపీఎం రామ్మోహన్, మెడికల్ సూపరిడెంట్, ఎంపిహెచ్ఓ నోడల్ టీచర్ జూనియర్ కాలేజ్ లెక్చరర్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు



## సీఎం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

**ఉప్పల్, జనవరి 8 (నిఘా న్యూస్):** మహానగర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే నగరంలో అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ప్రతి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్టుగా తెలిపారు. అందులో భాగంగానే ఉప్పల్ నియోజకవర్గానికి రూ.35 కోట్ల నిధులును కేటాయించాలని మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ని కోరినట్టుగా గుర్తు చేశారు. బుధవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత రెడ్డితో కలిసి సూర్యనగర్ కాలనీ, లక్ష్మారెడ్డి కాలనీ సాయి బాబా కాలనీ సాయి రామ్ కాలనీ, రామంతాపూర్ శ్రీ రమణపురం టీవీ కాలనీలలో విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు ,ఈఈ హరిలాల్ ఏ ఈ మోనికా దుబ్బ నర్సింహా రెడ్డి కందికంటి అశోక్ కుమార్ గౌడ్ సూర్యనగర్ కాలనీ అధ్యక్షులు జెట్ట సుధాకర్ బజారు పాండు ప్రసాద్ బాకారం లక్ష్మణ్ దేవి రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, రత్నం, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, శామీర్పేట్ రాకేష్ రెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి, డాక్టర్ లింగ రాజు శ్రీనివాస్ సీతారామరాజు ప్రొఫెసర్ శ్రీనివాస్, శేఖర్ సింగ్, రాంబాబు, లక్ష్మి నరసయ్య, పోచయ్య, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, చారి, కంచ మీద శీను, సుబ్బ రెడ్డి, టీవీ కాలనీ అధ్యక్షులు సత్తి రెడ్డి, లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్, చర్చి కాలనీ అధ్యక్షులు పోలిశెట్టి సుధాకర్, శ్రీరమణ పురం అధ్యక్షులు రాములు, బొక్క సురేష్, నాగేశ్వర్ రావు, భవాని సాయిలు రాఘవేందర్ సందీప్, భాస్కర్, సల్ల ప్రభాకర్ రెడ్డి, సంతోష్ సి కే.వాసుదేవన్ కనకచారీ వాసుదేవ్ రెడ్డి, బ్రహ్మం కవిత తదితరులు పాల్గొన్నారు.

# కొండబాబులు సన్మానించిన ఆర్య వైశ్యులు



**జగ్గంపేట, జనవరి 8 (నిఘా న్యూస్):** రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన కొత్త కొండబాబుకు శుభాకాంక్షలు వెల్లువ కొనసాగుతూనే ఉంది. బుధవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండ బాబు)ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కాకినాడ జిల్లా అధ్యక్షులు గ్రంధి నాగ సుబ్రహ్మణ్యం, గండేపల్లి మండల ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త కొండబాబును ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఏ పదవి ఇస్తే ఆ పదవికి వన్నెతెచ్చే నాయకుడు కొండబాబు అని ఆయన నాయకత్వంలో పేద ఆర్య వైశ్యులందరికీ సంక్షేమం, అభివృద్ధి జరగాలని ప్రభుత్వానికి ఆర్యవైశ్యులకు వారధిగా ముందుకు సాగుతూ సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపగంటి బాబులు, గ్రంధి నాగబాబు, వరద శ్రీనివాస్, కాపగంటి మురళి, గుల్లపూడి సాయి, కొత్త చిన్నారి, బత్తుల నాని, చెక్క గంగరాజు, కొత్త సుబ్రహ్మణ్యం, మల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ అభివృద్ధికి సహకరించండి

## ఎంపీ రఘునందన్ రావును కోరిన మున్సిపల్ చైర్మన్ తుమ్మల



**అమీన్ పూర్, జనవరి 8 (నిఘా న్యూస్):** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావును అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. బుధవారం హైదరాబాదులోని ఎంపీ నివాసంలో మర్యాద పూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రగతిని వివరించారు. రోజురోజుకి మున్సిపల్ పరిధి విస్తరిస్తున్న క్రమంలో ఇందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. ఎంపీ నిధుల నుండి అమీన్పూర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. త్వరలో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు



**మనోహరాబాద్, జనవరి 8 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకల్లో భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు. ఈ సందర్భంగా కాళ్ళకల్ బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి దీవెనలు పొందారు. అనంతరం మనోహరాబాద్ మండల కేంద్రంలోని చిటుకుల మహిపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన స్టేజి వద్ద బర్డే కేకును కట్ చేశారు. ఘనంగా శాలవాలతో సన్మానించినారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. జన్మదిన వేడుకల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి తదితరులు హాజరైనారు.

# మాజీ కౌన్సిలర్ ఖుర్షిద్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు



**రామంతపూర్, జనవరి 8 (నిఘా న్యూస్):** మాజీ కౌన్సిలర్ ఖుర్షీద్ ను ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో బుధవారం కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ రామంతపూర్ కుతుబ్ షాహి మజీద్ అభివృద్ధి కోసం ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. మజీద్ ప్రాంతంలోని రోడ్లు వేయడానికి శ్రమించిన మాజీ కౌన్సిలర్ ఖుర్షీద్ అని పేర్కొన్నారు. మసీదులో మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేసిన వ్యక్తి అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి, శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు సంతోష్,అంజయ్య, చెంచుల్, రఫీక్ బాయ్, రబ్బానీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తాండ్ర కుమార్ క్రికెట్ టోర్నమెంట్

## విజేతలకు బహుమతులు అందజేసిన తాండ్ర కుమార్




**శేరిలింగంపల్లి, జనవరి 8 (నిఘా న్యూస్):** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య అధ్వర్యంలో నిర్వహించిన తాండ్ర కుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ఏ ఐ డీ ఎఫ్ నాయకులు పల్లె మురళీ, శ్రీకాంత్, అరుణ్, రాంబాబు కడుకుంట్ల, నాగార్జున కుతాడి, నరేష్ కుమార్ యాదవ్ సహకారంతో ఈ టోర్నీని చందానగర్ లోని పిజెఆర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో 16 జట్లు పాల్గొనగా పవన్ 11, ఇలాపూర్ వారియర్స్ జట్లు ఫైనల్ కి చేరుకున్నాయి. ఫైనల్ లో పవన్ 11 జట్టు, ఐలాపూర్ వారియర్స్ జట్టుపై ఘనవిజయం సాధించింది. టోర్నమెంట్ విజేతకి తాండ్ర రమేష్ ట్రోఫీ 20 వేలు, రన్నర్ టీమ్ కి ట్రోఫీ 10 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు తుడుం అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, బాలు మహేందర్ నవీన్ నేత, రాజిరెడ్డి రాఘవేంద్ర నరసింహ నరేష్ కుమార్ యాదవ్, సత్యరాజ్ అతిథులుగా పాల్గొన్నారు.

## పలు బస్తీలలో పర్యటించిన కార్పొరేటర్



**అంబర్ పేట్, జనవరి 8 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో బుధవారం కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా నరేంద్ర నగర్ లోనీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గల కమ్యూనిటీ హాల్ ను సందర్శించిన కార్పొరేటర్ పాడైపోయిన డోర్స్,కిటికీల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే భక్తుల సూచన మేరకు కొత్త బాత్రూంలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్రేమ్ నగర్ లో నూతనంగా వేయనున్న రోడ్డు పనులను కార్పొరేటర్ అధికారులతో కలిసి పరిశీలించి,త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు పాడైపోయిన విద్యుత్ స్తంభం స్థానంలో నూతన విద్యుత్ పోల్ ని ఏర్పాటు చేయించారు. అలాగే ప్రేమ్ నగర్ లో స్పీడ్ బ్రేకర్లు, రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీగంద్, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,మాజీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్,అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, రమేష్ నాయక్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ నుండి దూరప్రాంతాలకు ప్రత్యేక బస్సులు

**శేరిలింగంపల్లి, జనవరి 8 (నిఘా న్యూస్):** ఆర్టీసీ మియాపూర్-2 డిపో నుండి సంక్రాంతి పండుగ నేపథ్యంలో 10వ తేది నుండి 17తేది వరకు స్పెషల్ బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ వెంకటేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఈ సర్వీసులు మియాపూర్ క్రాస్ రోడ్ మీదుగా నిజాంపేట్, కేపి హెచ్బి, కూకట్పల్లి యస్ ఆర్ నగర్ అమీర్పేట్ మీదుగా ఎంజిబీయస్, జేబీయస్ వరకు చేరుకొని అక్కడినుండి దూర ప్రాంతాలకు ఈ స్పెషల్ బస్సులు నడపనున్నట్లు తెలిపారు. కాలేజ్ సెలవుల నేపథ్యంలో ఎవరికైనా స్పెషల్ బస్సులు అవసరం ఉన్నట్లయితే అలాంటి వారికి స్పెషల్ బస్సు సౌకర్యం అందుబాటులో ఉంచామన్నారు. స్పెషల్ సర్వీసుల విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా 9959226420, 905962162, 8008336063 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని డిపో మేనేజర్ సూచించారు.

## మేడ్చల్ నుండి శబరిమలైకు ప్రత్యేక బస్సు



**మేడ్చల్, జనవరి 8 (నిఘా న్యూస్):** అద్దె ప్రాతి ప్రదికన మేడ్చల్ డిపో నుండి శబరి మలైకు ప్రత్యేక బస్సును డిపో మేనేజర్ సుధాకర్ అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజనీరు వి.స్నేహలత పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ అవకాశాన్ని మేడ్చల్ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు. ఈ కార్రయ్రమంలో ఉద్యోగులు ఆనంద్, సహదేవుడు సత్తిబాబు వెంకటేష్, విజిలెన్స్ ఇంచార్జి ప్రదీప్ కుమార్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం



**మేడ్చల్, జనవరి 8 (నిఘా న్యూస్):** నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మేడ్చల్ మున్సిపాలిటీ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ తెలిపారు. జాతీయ రహదారి రోడ్డు వెడల్పు పనులకు సంబంధించి కొత్త లైనులు, స్తంభాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్,కింది బస్తి, మెయిన్ రోడ్, వినాయక నగర్, టీచర్స్ కాలనీ, స్టేషన్ రోడ్డు, కంట్రీ క్లబ్, ఎన్జీవోస్ కాలనీ, సరస్వతి నగర్,బాలాజీ నగర్, జ్యోతి నగర్ కాలనీలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ కోరారు.

## మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేతల వినతి పత్రం



**మేడ్చల్, జనవరి 8 (నిఘా న్యూస్):** గత రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో స్థానిక సంస్థలకు రిజిస్ట్రేషన్ సమయంలో వసూలు చేసే టీడీలు(ట్రాన్స్ఫర్ డ్యూటీలు) విడుదల చేయకుండా ఉన్న అంశంపై మున్సిపల్ కమిషనర్ ను మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు కోండం ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీజెవైఎం అధ్యక్షుడు కానుకంటి వంశీ విజయ్ వంజరి,రాగం అర్జున్,మైసరి రాజు వంజరి,రాఘవ రెడ్డి,బొజ్జ వంశీ రెడ్డి,రతన్ రాథోడ్,అవినాష్ చారీ,మహేష్ గౌలికర్, ఎన్.ఎస్.గౌడ్, ఈశ్వర్ కురుమ జాకట బాబు దాస్,థాత్రిక నారి వంజరి పాల్గొన్నారు.

# ఏపీ మంత్రి వర్గంలోకి బొజ్జల..!

- ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి అవకాశం
- విస్తరణలో సుధీర్ కు వరించనున్న అదృష్టం
- వీస్తున్న సానుకూల పవనాలు



**శ్రీకాళహస్తి, జనవరి 8 (నిఘా న్యూస్):** సంక్రాంతి తర్వాత జరిగే ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణపై ఇప్పుడు చర్చంతా ఎవరు ఉండబోతారనే దానిపై జరగుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తొలి విడత మంత్రివర్గ విస్తరణలో ఎవరికీ స్థానం దక్కలేదు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మినహా జిల్లా నుంచి ఎవరూ మంత్రి వర్గంలో లేరు. ఇప్పుడు రెండో విడతం జరిగే మంత్రివర్గ విస్తరణలో స్థానం లభించే అవకాశం ఉంది. ఈ రేసులో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డితో నారా చంద్రబాబు నాయుడుకు మధ్య విడదీయరాని అనుబంధం ఉంది. ఆ అనుబంధాన్ని శ్రీకాళహస్తి పర్యటనకు వచ్చిన సందర్భంగా పలుమార్లు స్వయంగా చంద్రబాబు ప్రస్తావించారు. ఆయన వారసునిగా సుధీర్ రెడ్డిని తీసుకురావాలనే సంకల్పంతో తొలిసారి ఓటమి చెందినా రెండో దఫా ఎన్నికల్లో తీవ్ర పోటీ నెలకొన్నా బొజ్జల కుటుంబానికే అభ్యర్థిత్వాన్ని కేటాయించారు. బాబు నమ్మకాన్ని వమ్ము చేయకుండా రికార్డు స్థాయి మెజారిటీతో సుధీర్ రెడ్డి తిరుగులేని విజయం సాధించారు. అంతకుముందు మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విజయవంతం చేయడంలో సుధీర్ రెడ్డి సఫలీకృతమయ్యారు. అప్పటి వరకు వారి మధ్యనున్న అనుబంధం మరింత బలపడింది. బొజ్జల కుటుంబంపై చంద్రబాబుకు ఉన్న అనుబంధం, లోకేష్ ఆశీస్సులు పుష్కలంగా ఉండడంతోపాటు యువనేత బొజ్జల సుధీర్ రెడ్డికి అదృష్టం వరించడానికి అవకాశాలుగా చెబుతున్నారు. దానికితోడు ఈ దఫా మంత్రి వర్గంలో యువతకు పెద్దపీత వేయాలనే ఆలోచన, ఉన్నత విద్యావంతుడు కావడంతోపాటు వ్యవస్థలపై మంచి పట్టుండడం కూడా సుధీర్ కు కలిసొచ్చే అవకాశంగా చర్చ నడుస్తోంది. ఇందుకు గెలిచిన వెంటనే ముక్కంటి ఆలయ ప్రక్షాలన ద్వారా శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధికి ప్రణాళికలతోపాటు ఆదాయాన్ని గణీయంగా పెంచడం, పాలనా వ్యవహారాల్లో సమర్థతపై కూడా అధిష్ఠానం నిర్వహించిన సర్వేలో గుర్తించడంతో అవకాశాలపై అనుకూల పవనాలు వీస్తున్నాయి. దీనికితోడు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి జిల్లా కూడా ఉండడం ఉమ్మడి నెల్లూరు జిల్లాల నుంచి సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలు కలిశాయి. దీంతో సామాజికవర్గాల సమీకరణలో కూడా సుధీర్ రెడ్డి బెర్తు ఖరారుపై స్పష్టత వస్తోన్నట్లు చెబుతన్నారు. అధిష్ఠానం మొగ్గు కూడా బొజ్జలపైనే ఉన్నట్లు ఇప్పటికే జోరుగా ప్రచారం సాగుతుండడంతో శ్రీకాళహస్తి కూటమి నేతల్లో హర్షాతీరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆ మేరకు ఖరారుపై స్పష్టత వచ్చినా సాగుతున్న ప్రచారంలో బొజ్జలకు వరించే అదృష్టంపై మరికొన్ని రోజులు వేచిచూడాల్సిందే.

## టీఎస్ టి యు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కోదండరాం



**హైదరాబాద్, జనవరి 8 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో టి ఎస్ టి యు (తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్) పాత్ర కీలకమైనదని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. టీఎస్ టి యు సంఘం రూపొందించిన 2025 డైరీ, క్యాలెండర్ ను టీజేఎస్ కార్యాలయంలో ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో నూతన ఆవిష్కరణలు, అభివృద్ధికి ప్రభుత్వ ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని, రాష్ట్ర అభివృద్ధి విద్యారంగ అభివృద్ధి పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన ద్వారా సాధ్యం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు పునరంకితమై కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల, ఆర్థిక బిల్లుల మందార, డి ఎ, పి ఆర్ సి తదితర సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి, సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు అరకల కృష్ణగౌడ్, సంఘ రాష్ట్ర నాయకులు తీనివాసంది అల్లె పరమేశ్వర్, సురేందర్, అప్సార్ అహ్మద్, షబానా మునావర్, జిల్లా నాయకులు ఇక్బాల్, అహ్మదాఖాన్, శ్రీనివాసరెడ్డి, కొమురయ్య, ఫరీద్, హమీద్, కిషోర్, రవి ఎలమదాసరి, వజియోద చంద్రశేఖర్, రహమతుల్లా, పెద్ద ఎత్తున నాయకులు టీజేఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిండి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తే ప్రమాదాల బారిన పడకుండా ఉంటాం

### ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి



**మేడ్చల్, జనవరి 8 (నిఘా న్యూస్):** మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో బుధవారం ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని తెలిపారు. వ్యతిరేక దిశలో వాహనం నడపడమే కాకుండా మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని అన్నారు. 2024వ సంవత్సరంలో మొత్తం 113 ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. వాహనదారులు వ్యతిరేక దిశలో ప్రయాణించకుండా మేడ్చల్ జాతీయ రహదారిపై యూటర్న్ లను పెంచామని ఏసిపి చెప్పారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై 70కి పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఘోర రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన వారిలో మధ్య వయసు వారే అధికమని,వారిపైన ఆధారపడి కుటుంబీకులు ఉంటారని కుటుంబంలో ఓ వ్యక్తి మృతి చెందితే కుటుంబాలు వీధిన పడే అవకాశాలు ఉంటాయన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండవచ్చని మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి వాహనదారులకు సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణించిన వారిపై అలాగే వ్యతిరేక దిశలో వాహనం నడిపిన ఘటనలపై 32 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని చెప్పారు. జాతీయ రహదారిపై 7 బ్లాక్ స్పాట్లు ఉండగా వాటిని 5కు తగ్గించామని పేర్కొన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో హింసను ప్రేరేపిస్తున్న కాంగ్రెస్

- బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతకాని తనంగా భావించ కూడదు
- మహేశ్వరం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు



**బాలాపూర్, జనవరి 8 (నిఘా న్యూస్):** బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతకాని తనంగా భావించకూడదని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు హెచ్చరించారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సమక్షంలో మా పార్టీ కార్యాలయం వద్ద ఉన్న మా కార్యకర్తలపై రాళ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని, పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ దాడులకు బీజేపీ బెదరదని ఇలాంటి రెచ్చగొట్టే చర్యలు పూనుకుంటే భారతీయ జనతా పార్టీ కూడా దీటుగా తీసుకుంటుందని, భారతీయ జనతా పార్టీ తలుచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు కూడా రోడ్లపై తిరగలేరని, మా భారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని మేము అలాంటి చర్యలకు ప్రేరేపించబోమని అన్నారు. ఈ దాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని, రాష్ట్రంలో అనేక సందర్భాల్లో శాంతిభద్రతలు లోపిస్తున్న ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా ఆయన విఫల మవుతున్నారని అందుకు రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని, అలాగే దాడి చేసిన యూత్ కాంగ్రెస్ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసనలు ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఉండాలి తప్ప ఇలా దాడులు చేయడం సరైన పద్ధతి కాదని తెలియజేశారు.

## గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



- కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ
- గీత కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్ష్యులు వెంకట నర్సయ్య

**మల్కాజిగిరి, జనవరి 8 (నిఘా న్యూస్):** కల్లుగీత కార్మిక సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా క్యాలెండర్ ను మల్కాజిగిరి జిల్లా ఆఫీసు లో జిల్లా అధ్యక్షులు వూషగౌని వెంకట నరసయ్య చింతల మల్లేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులకు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. అదేవిధంగా కార్మికుల ప్రాణాలు కాపాడుటకు పంపిణీ చేస్తున్న కాటమయ్య రక్షణ కిట్టును తొందరలో అందరికీ అందించాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్రేసియా ఇతర ఆర్థిక సహాయ వనరులు అందించాలని, ట్యాంక్ బండ్ పైన పాపన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనకు హక్కుగా రావలసిన సదుపాయాలను ప్రభుత్వము నుండి సాధించుకోవాలని అంటే మనమంతా ఐక్యంగా ఉండాలని ముందు ముందు ఏ కార్యక్రమానికైనా ఇదేవిధంగా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ రాష్ట్రాల గౌడ సంఘాల గౌరవ అధ్యక్షులు చింతల మల్లేశం, జిల్లా కార్యదర్శి కప్పల లింగం గౌడ్, సట్ల ప్రభాకర్ గౌడ్, అంబాల శ్రీనివాస్ గౌడ్, జీడి బాలచందర్ గౌడ్, తాళ్ల ఆనంద్ గౌడ్, దుర్గ దాస్ గౌడ్, రామకృష్ణ గౌడ్, మల్యాల విజయలక్ష్మి గౌడ్ వారి కుటుంబ సభ్యులు, తోకల కళావతి గౌడ్, రోడ్డ లలిత గౌడ్ కుటుంబం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు, కార్యకర్తలు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తల దాడి నేపథ్యంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృతను ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు.

*-నల్లకుంట, జనవరి 8 (నిఘా న్యూస్):*

## వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

### యాదాద్రి భువనగిరి జిల్లా వైద్యాధికారి డాక్టర్.ఎం.మనోహర్



**వలిగొండ, జనవరి 8 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సిబ్బంది హాజరు పట్టికను, ఫార్మసీ, ల్యాబ్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల ఆరోగ్య సేవలను సమీక్షించారు. హాస్పిటల్ వచ్చిన పేషంట్స్ తో సంభాషించారు. బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తుల మందుల నిల్వలను పరీక్షించి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్య సేవలను మెరుగు పరచడానికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రసిద్ధ్, డాక్టర్ ఉమామహేశ్వరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి



**వలిగొండ, జనవరి 8 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పైన కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తల దాడికి నిరసనగా జిల్లా పార్టీ పిలుపు మేరకు వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం, రాస్తారో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీ న్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు బొడిగె ఆనంద్, బచ్చు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కణతాల అశోక్ రెడ్డి, మంద నరసింహ, మైసొల్ల మచ్చ గిరి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేశం, మండల కార్యదర్శిలు ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, యువ మోర్చా జిల్లా పదాధికారులు బుంగమట్ల మహేష్, రేగూరి అమరేందర్, దంతూరి అరుణ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు రామచంద్ర యాదవ్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, కీర్తి వెంకటేశం, బిక్షం, శీను వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన టిడిపి నేతలు



**చంద్రగిరి, జనవరి 8 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో పాకాల సిఐగా సుదర్శన్ ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు చేపట్టిన సి.ఐని బుధవారం పాకాల టిడిపి నేతలు మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ తలారి బాలశంకర్ లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదిన వేడుకలు

### రక్తదాన శిబిరంలో 559 యూనిట్ల రక్తం సేకరణ



**పెబ్బేరు, జనవరి 8 (నిఘా న్యూస్):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చీర్ల చందర్ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరం అట్టహాసంగా కొనసాగింది.వనపర్తి నియోజకవర్గంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాదిగా జనం తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానాన్ని చేశారు.ఈ రక్తదాన శిబిరాలలో 559 యూనిట్స్ రక్తం సేకరించినట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం చరిత్రలో నిలిచిపోయిందని వారు పేర్కొనడం గమనార్హం.రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొని రక్తం దానం చేసిన దాతలు అందరికీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు రామంతపూర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**రామంతపూర్, జనవరి 8 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 9వ తేదీ గురువారం 11 కెవి రామ్ రెడ్డి నగర్, లక్ష్మీనారాయణ నగర్ కాలనీ ఫీడర్ ల పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ బగాయత్ ఏఈ బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో బాలకృష్ణ నగర్, కెసిఆర్ నగర్, సాయికృష్ణ నగర్, శ్రీ రామ కాలనీ, వెంకట సాయి నగర్, కేటీఆర్ నగర్, భరత్ నగర్ రోడ్ నెంబర్ 10, శ్రీనగర్ కాలనీ, టీవీ కాలనీ, గాంధీనగర్, నేతాజీ నగర్, అరవింద్ నగర్, శ్రీ రమణపురం, చర్చి కాలనీ, శ్రీ రామ కాలనీ, కేటీఆర్ కాలనీ, జనప్రియ అపార్ట్మెంట్స్, జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బ్లాక్ స్థాయి యువజనోత్సవాలలో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ



**ఉప్పల్, జనవరి 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ జిహెచ్ఎంసి స్టేడియంలో జరిగిన బ్లాక్ స్థాయి యువజనోత్సవాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ విద్యార్థులు పలు పోటీలలో గెలుపొంది బహుమతులు సాధించారు. బాలికల పరుగు పందెంలో కె.ప్రియదర్శిని, మొదటి బహుమతి, పి ప్రనూష ద్వితీయ బహుమతి సాధించగా, బాలుర పరుగుపందెంలో బి సాయికుమార్, ఎం.రమేష్ బహుమతులు పొందారు. బాలికల కబడ్డీలో ద్వితీయ బహుమతి సాధించగా, బాలుర బ్యాడ్మింటన్ లో ఎం మోషిన్ తృతీయ బహుమతి పొందారు. విజేతలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యువజనాధికారి ఐజయ్య బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.విజయకుమార్, వైస్ ప్రిన్సిపాల్ఎ.రవి ప్రసాద్, క్రీడా సమన్వయ కర్త డా.జి.తిరుపతయ్య, ఎన్ఎస్ఎస్ పిఓ జె. విశ్వనాథ్ కుమార్, డా.ఎన్ రాజశ్రీ, అకడమిక్ కోఆర్డినేటర్ గీత తదితరులు అభినందనలు తెలియజేశారు.

## సూర్యపీఠం ట్రస్టుకు 25 వేల విరాళం



**గోకవరం, జనవరి 8 (నిఘా న్యూస్):** సూర్యపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న శ్రీ స్కంద బాలాజీ సూర్య దేవాలయానికి కొత్తల వీరప్పారావు 25 వేల విరాళంను ట్రస్టు ప్రముఖ సభ్యులు అక్షింతల రాజాకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు ట్రస్ట్ సభ్యులు అక్షింతల రాజా దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ కేవలం భౌతిక మయమైన నేటి మానవ సమాజంలో భక్తి పెంపొందించుటకు తత్ ఫలితంగా సనాతన ధర్మ పరిరక్షణకు సూర్యపీఠం చేస్తున్న నిర్విరామ కృషిని గుర్తించి దాతలు స్వచ్ఛందంగా విరాళాలు అందించడం సూర్యపీఠం పట్ల ప్రజలకు ఉన్న ఆమోదానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సత్యనారాయణ, మార్నిడిరంగబాబు,పిల్లంగోరుపాపారావు,గుర్రాల వెంకటేశ్వరరావు, కొరిపిల్లి అప్పలస్వామి, నంగినీడి రాంబాబు, పచ్చిపులుసు సాయి,సూరపురెడ్డి రమణ,విప్పర్తి నాగార్జున, కాంద్రేగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో హైడ్రా తనిఖీలు

### అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్న



**ఘట్ కేసర్, జనవరి 8 (నిఘా న్యూస్):** హైడ్రా పోచారంకు రానే వచ్చింది. తనిఖీలు ప్రారంభమయ్యాయి, కబ్జాదారుల గుండెల్లో రైళ్ల పరిగెత్తుతున్నాయి. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ బుధవారం సాయంత్రం తనిఖీలు మొదలుపెట్టారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నల్ల మల్లారెడ్డి భూకబ్జాదారుడని కొందరు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు హైడ్రా రంగంలోకి దిగి దర్యాప్తు చేస్తున్నారు. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

# ఈనెల 27 తో.. ముగియనున్న శివారు మున్సిపాలిటీల కాలపరిమితి

- చర్చనీయాంశంగా మారిన శివారు మున్సిపాలిటీల భవితవ్యం
- అయోమయంలో ఆశావాహులు

**ఘట్ కేసర్, జనవరి 8 (నిఘా న్యూస్):** శివారు మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి పరిధిలోకి పోనుందా?. లేక కార్పొరేషన్ పరిధిలోకి వెళ్ళనుందా..? రాజకీయ ఆశావాహులు అయోమయంలో పడ్డారు. పోచారం మున్సిపాలిటీ పాలకుల పదవి కాలము ఈ నెల 27న ముగియనుంది. దీంతో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయని, కొందరు రాజకీయ ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. జిహెచ్ఎంసి పరిధిలోకి పోచారం మున్సిపాలిటీ వెళ్లనుందని గత కొంతకాలంగా ప్రచారం జోరుగా సాగింది. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అసెంబ్లీలో మాట్లాడడం కూడా జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో కలపడానికి అంతా సిద్ధం అయిపోయింది, జీవోలో వచ్చేశాయి అని అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రస్తావించడంతో మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఇక తమాకు రాజకీయ నిరుద్యోగమేనని తేల్చేసున్నారు. ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న గ్రామపంచాయతీలను సైతం మున్సిపాలిటీలలో కలపడంతో సర్పంచ్ స్థాయిలో ఉన్న, వార్డు సభ్యుల స్థాయిలో ఉన్న చిన్న చిన్న రాజకీయ నాయకులకు మరోసారి పోటీ చేసే అవకాశం లేకపోయిందని మీరు చాలా పడ్డ వారెందరో ఉన్నారు. నిజానికి మేడ్చల్ నియోజకవర్గంలో




ఉన్న కొన్ని గ్రామాల్లో ప్రజలు ఇంకా పెంకుటిల్లల్లోనే జీవనం సాగిస్తున్నారు. ఆ గ్రామాలే ఇంకా అభివృద్ధి కాలేదు, ప్రజలు అభివృద్ధి చెందలేదు, ఈ గ్రామాలను మున్సిపాలిటీలుగా చేసి పన్నుల రూపంలో సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ప్రజాసంఘాల నాయకులు, మేధావులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు పోచారం మున్సిపాలిటీలో ఘట్కేసర్ మండల పరిధిలో ఉన్న కొర్రముల్ల, వెంకటాపురం, చౌదర్ గూడా, ప్రతాప సింగారం, కాచు వాణి సింగారం, గ్రామాలను విలీనం చేశారు. అదేవిధంగా ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఔషపూర్, అంకుషాపూర్, మాదారం, ఏదిలాబాద్, మర్రిపల్లి గూడా గ్రామాలను విలీనం చేశారు. ఈ గ్రామాలలో ఇంకా పెంకుటిన్లు, వ్యవసాయ పొలాలు అలాగే ఉన్నాయి. ఇక్కడి జనం నిత్యం కూలి నాలి చేసుకొని కూటగడుపుకునే పరిస్థితి చాలా మందికే ఉంది. ఇలాంటివారికి మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం ఇంటి పన్నులు కట్టాలంటే నడ్డి ఇరుస్తున్నారు. ఎవరైనా కొత్తగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే వారికి పర్మిషన్ కు అయ్యే ఖర్చు అంతా ఇంతా కాదు. ఈ భారాన్ని మోయలేక ప్రజలు ఇప్పటికే నానా అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉండగా కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలన్నీ జిహెచ్ఎంసి పరిధిలోకి పోతాయని ప్రచారం సాగుతూనే ఉంది. ఇంతలో నిన్న, ఇవ్వాలా పోచారం మున్సిపాలిటీ జిహెచ్ఎంసి లోకి పోకుండా కార్పొరేషన్ అయ్యే అవకాశాలు ఉన్నాయని, విశ్వాసనీయవర్గాల ద్వారా సమాచారం తెలుస్తుంది. ప్రజా సంఘాల నాయకులు, మేధావులు ఓ ఆర్ ఆర్ లోపల ఉన్న, మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో, కార్పొరేషన్ లో కల్పకుండా మరో ఐదు సంవత్సరాలు మున్సిపాలిటీలుగానే కొనసాగిస్తే మంచిదని వాపోతున్నారు.

### తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్..

# అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పృథ్వి



**మేడ్చల్, జనవరి 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పృథ్వి నియమితులయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా నవీన్ రెడ్డి, సంపత్, ఉపాధ్యక్షులుగా సునీల్, దుర్గాభవాని, శెర్వాల్ నాయుడు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సైదిరెడ్డి ఫారుక్ కార్యదర్శులుగా చంద్రకళ, నవీన్, మహేందర్, అభిలాష్ సంయుక్త కార్యదర్శిగా బలరాం వినయ్, రవి, విజయ్ కుమార్ కోశాధికారిగా శ్యామ్ సన్వాల్, నియమితులయ్యారు, కార్యవర్గ సభ్యులుగా మహేందర్, వినయ్, నరసింహ, రతన్ రాజా ఎన్నికయ్యారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం ప్రకటించారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రెటరీ జనరల్ జనరల్ పూల్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేస్తూ సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి ఉంచాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా కృషి చేస్తూ ప్రభుత్వంతో సమన్వయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు రాజేష్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు కేటాయించాలి

### కలెక్టర్ గౌతమ్ ను కోరిన బన్నాల ప్రవీణ్



**చిలుకానగర్, జనవరి 8 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ ఈటల రాజేందర్, కలెక్టర్ గౌతం ఆధ్వర్యంలో బుధవారం దిశా సమావేశం నిర్వహించారు. చిలుకానగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో నిర్మించిన టాయిలెట్స్ అసంపూర్ణంగా కాంట్రాక్టర్ వదిలేసాడని వాటిని వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ గౌతమ్ ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కోరారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ద్వారా చిలుకా నగర్ ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదులు నిర్మించాలని కోరిన విజ్ఞప్తిని కూడా వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరిందని వర్షాకాలంలో పేషంట్లకు పైకప్పు నుండి వర్షపు నీళ్లు కురవడం వైద్య సేవలకు అంతరాయం కలుగుతుందని అరకొర వసతులతో కాలం గడుపుతున్నారని వెంటనే అక్కడున్న పీహెచ్సీ ని నూతనంగా నిర్మించి 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని కోరారు. కలెక్టర్ గౌతమ్ స్పందిస్తూ వెంటనే ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని అదేవిధంగా చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలకు అదనపు తరగతి గదులకు నిధులు కేటాయించే విషయాన్ని పరిశీలిస్తామని తెలుపుతూ టాయిలెట్స్ ని వెంటనే ఉపయోగంలోకి తెచ్చే విధంగా కాంట్రాక్టర్ కు వెంటనే ఆదేశాలు ఇస్తామని పేర్కొన్నారు.

### ఉద్యోగాల కోసం కాకుండా..

# ఉద్యోగాలు సృష్టించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి




### జిల్లా ట్రస్మా సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ జనార్ధన్ రెడ్డి

**మేడ్చల్, జనవరి 8 (నిఘా న్యూస్):** నాణ్యమైన విద్యతోపాటు, వృత్తి నైపుణ్యతను పెంపొందించే విధంగా విద్యా విధానం కొనసాగాల్సిన అవసరం ఉందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, పూర్వ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం గుండ్ల పోచంపల్లిలో జరిగిన ట్రస్మ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం(ట్రస్మా) అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న 30 సంవత్సరాలలో మన దేశాన్ని ప్రపంచ దేశాలలో మొట్టమొదటి స్థానము ఉండేటట్లుగా తీర్చిదిద్దడానికి పాఠశాల స్థాయిలోనే బీజం పడాల్సిన అవసరం ఉందన్నారు. నేడు వృత్తి పరమైన పనులు చేసేందుకు మన దేశానికి బీహార్ నుంచి కూలీలు ఎలా అయితే వస్తున్నారో, రానున్న రోజులలో ప్రపంచంలోని ప్రతి దేశానికి మన పౌరులు అవసరం ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు వృత్తి నైపుణ్యతను కలిగినటువంటి విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడలేని విధంగా మన దేశంలో యువత 60 శాతం కంటే ఎక్కువగా ఉందని ఇది సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇంగ్లీష్ విద్య నేర్చుకోవడం అవసరమే అయినప్పటికీ మాతృభాషను మర్చిపోవడం భావ్యం కాదన్నారు. తాను విద్యాశాఖ కమిషనర్ గా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల స్థితిగతులపై అధ్యాయం చేసిన అంశాలను గుర్తు చేసుకున్నారు. ఇంగ్లీష్ బోధన క్లిష్టతను సమస్యలను గుర్తించి రెండు భాషల్లో పుస్తకాలు ఉండాలన్న ఆలోచనతోనే తెలుగు అకాడమీ పుస్తకాలలో రెండు భాషలను ముద్రించామని గుర్తు చేసుకున్నారు. మన మాతృభాషతో పాటు జర్మనీ, జపనీస్ ఇతర ఫారిన్ లాంగ్వేజెస్ నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లీడ్ ఇండియా 2020 ఆచార్య ఎన్ బి సుదర్శన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం కలలు కన్నట్టుగా ప్రతి విద్యార్థిని సైంటిస్ట్ గా తయారు చేయాలని, తధానుగుణంగా పాఠశాలను తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులను వంద శాతం ఉద్యోగిగా కాకుండా, ఉద్యోగాల సృష్టికర్తలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే అనిల్ కుమార్, కోశాధికారి కె శ్రీకాంత్ రెడ్డి, అసోసియేషన్ ఫౌండర్ కందాల పాపి రెడ్డి, అధికార ప్రతినిధి లయన్ సి రామచందర్, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన ప్రతినిధులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర సెక్రటరీ, మీడియా సెల్ కన్వీనర్, మేడ్చల్ జిల్లా ట్రెజరర్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శబరికి బయలు దేరిన స్వాములు



**కరీంనగర్, జనవరి 8 (నిఘా న్యూస్):** కరీంనగర్ పట్టణంలో లోని మణికంఠ అయ్యప్ప సన్నిధానం స్వాములు బుధవారం శబరిమల యాత్రకు బయలు దేరారు. 41 రోజుల పాటు కఠిన దీక్షతో స్వామివారిని కొలుస్తూ శరణ ఘోశలతో భజనలు చేస్తూ గుర్రం అశోక్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సతీష్ స్వామి ,ప్రవీణ్ స్వామి మేక పరశురాం స్వామి ,రామాంజనేయులు స్వామి ప్రదీప్ స్వామి ప్రశాంత్ స్వామి వెంకటేష్ స్వామి ,శ్రీను స్వామి రాజయ్య స్వామి ,శబరిమలై యాత్రకు బయలుదేరారు.

## సమాజంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ కార్యవర్గ సమావేశం



**పటాన్‌చెరు, జనవరి 8 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ పరిధిలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు పేద, మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేటు పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. భావి భారత పౌరులను తయారు చేయడంలో ప్రతి ఉపాధ్యాయుడి పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, కోశాధికారి పి.రాఘవేంద్ర రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు




**జగిత్యాల, జనవరి 8 (నిఘా న్యూస్):** జగిత్యాల ఆర్టీసి బస్టాండ్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ యం, పాల్గొన్న వి ఐ లు అభిలాష్, రామారావు,పట్టణ సీఐ వేణుగోపాల్, జగిత్యాల డిపో మేనేజర్ జి.సునీత,యం ఎఫ్ కవిత ఎస్ టి ఐ శ్రీనివాస్ ఈ సందర్భంగా డి.టి.ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం,ప్రతి డ్రైవర్ ఏకగ్రత తో డ్రైవ్ చేయాలనీ, అలాగే సెల్ఫోన్ డ్రైవింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్, బస్సు లో ఉన్న ప్రయాణికుల గురించి, రోడ్డు పై ఉన్న పాదాచారుల గురించి ఆలోచిస్తు డ్రైవ్ చేయాలనీ ఆర్టీసి డ్రైవర్లకు సూచించారు, మైనర్లకి వాహనాలు ఇస్తే వాళ్లు చేసే ప్రమాదాల వల్ల వాళ్ళ తల్లిదండ్రులకు శిక్షలు పడతాయని, డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు,మెలకువలు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు గ్యారేజీ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లో మహిళా ప్రసవం



**మద్దూర్, జనవరి 8 (నిఘా న్యూస్):** అంబులెన్స్ లో మహిళా ప్రస్తావించిన ఘటన నారాయణపేట జిల్లా కొత్తపల్లిలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని వీరారం పెద్ద తండా కు చెందిన మనిషా భర్త భాస్కర్ నాయక్ ఇవాళ మధ్యాహ్నం పురిటి నొప్పులు రావడంతో మద్దూర్ ప్రభుత్వా ఆసుపత్రికి తీసుకొచ్చారు. మద్దూరు ప్రభుత్వాసుపత్రి నుండి జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేయగా 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గ మధ్యలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఈఎంటి తాజుద్దీన్ పైలట్ ఫయాజ్ ఖాన్ సకాలంలో తగిన చర్యలు తీసుకోవడంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వారు వెల్లడించారు.

# వేములవాడలో శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

- భక్తుల నుంచి ఒక్క ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర శాఖల అధికారులతో సమావేశం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, జనవరి 8 (నిఘా న్యూస్):** తెలంగాణలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రం దక్షిణ కాశీ గా ప్రసిద్ధిగాంచిన వేములవాడలో మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఓపెన్ స్లాబ్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు 3 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, బద్ది పోచమ్మ ఆలయం, హెల్ప్ సెంటర్, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రంలో



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ప్రభుత్వ విప్ సూచించారు. క్యూ లైన్లలో చేరిన భక్తులకు దర్శనం కోసం అధిక సమయం పట్టే నేపథ్యంలో వారికి వేడి పాలు అందించేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ సూచించారు. క్యూలైన్లలో వచ్చే భక్తులకు ప్రధాన ఆలయం ఎంటర్ కాకముందే అవసరమైన మేర టాయిలెట్స్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనపు కళ్యాణ కట్టలు ఏర్పాటు చేయాలని, బద్ది పోచమ్మ ఆలయం, నాంపెల్లి ఆలయం వద్ద అదనపు క్యూ లైన్లు సిద్ధం చేయాలని, అవసరమైన భద్రత కల్పించాలని, విద్యుత్ అలంకరణ పనులు ఆకర్షణీయంగా చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రధాన ఆలయం, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ ,జగిత్యాల రోడ్డు, పార్కింగ్ దగ్గర అవసరమైన హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. మహా జాతర జరిగే సందర్భంగా మద్యం అమ్మకాలను వేములవాడ పరిసరాలలో నిషేధించాలని అన్నారు. వేములవాడ ఆలయం ప్రధాన అర్చకులు భీమ శంకర శర్మ మహాశివరాత్రి జాతర సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈ.ఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు తదితరులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థి తుమ్మల విష్ణు తండ్రి తుమ్మల శ్రీనివాస్ రోడ్డు ప్రమాదానికి గురై చనిపోయినందున పాఠశాల ఉపాధ్యాయులంతా క్వింటాల్ బియ్యం, పప్పుదినుసులు, నూనె వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాపురెడ్డి, ఉపాధ్యాయులు అంజిరెడ్డి, చంద్రమౌళి, కన్నయ్య, బాపురెడ్డి, సుమలత, శివశంకర్ పాల్గొన్నారు.

*-ముస్తాబాద్, జనవరి 8 (నిఘా న్యూస్):*

## సగంలోనే నిలిపివేసిన స్మశాన వాటిక నిర్మాణ పనులు

### ఎమ్మెల్యే ఆదేశాలతో స్మశాన వాటికను పరిశీలించిన ఎఈ యశ్వంత్



**తాండూరు, జనవరి 8 (నిఘా న్యూస్):** బషీరాబాద్ గ్రామానికి సంబందించిన స్మశానవాటిక అసంపూర్తిగా ఉన్నందుకు స్థానిక మాజీ వార్డు సభ్యులు సిద్దార్థ మదినేతో పాటు తదితర నాయకులు కలిసి శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి కి తెలుపగా స్పందించిన ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులకు, బషీరాబాద్ ఎంపీడీఓ తో మాట్లాడి అసంపూర్తి నిర్మాణంలో ఉన్న స్మశాన వాటికను వీలైనంత త్వరగా పూర్తి చేయించాలని ఆదేశాలు జారీచేశారు. దీంతో పంచాయతీ రాజ్ శాఖ ఎ.ఈ.యస్వంత్ అసంపూర్తిగా ఉన్న శ్మశానవాటిక ను పరిశీలించి ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించి వీలైనంత త్వరగా స్మశాన వాటిక నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో తెస్తామని తెలిపారు. దీంతో మాజీ వార్డు సభ్యులు సిద్ధార్థ మదినే శాసనసభ్యులు మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 200ల రోజులు పూర్తి చేసుకున్న అన్నదానం



**వేములవాడ, జనవరి 8 (నిఘా న్యూస్):** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 200వ రోజు సందర్భంగా అజ్ఞాత వ్యక్తి అందించిన సహాయంతో స్విట్లు జవ్వాజి నాంపల్లి గౌడ్ బాలవ్వ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందించిన సహాయంతో, శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు వారి సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్, మౌర్య, సహకారాలతో బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు ఎద్దండి రాజు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు మీ వంతు సహయ సహకారాలు అందించాలను కునేవారు ట్రస్టు నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు. ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎద్దండి రాజు, తోట శ్రీకాంత్, రాచకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, జనవరి 8 (నిఘా న్యూస్):** విద్యార్థులు న్యాయము ఉపాధ్యాయుల ఆధ్వర్యం లో క్రీడలలో రాణించాలని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. తాండూరు పట్టణ సమీపంలోని గౌతమి మోడల్ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే బి.ఎం ఆర్ కప్ 2025 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ఒకే పాఠశాల ఆవరణలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఆడుతూ తమ, తమ ప్రతిభను కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

### మాదిగ జేఏసీ నాయకుల పిలుపు

**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 8 (నిఘా న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్ ఎబిసిడి వర్గీకరణ అమలు చేయాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బోసుపల్లి ప్రతాప్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని గండి చెరువు సుర్మైగూడెం లస్కర్ గూడెం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత భూమికున్న చరిత్ర మాదిగలకు ఉందని ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో ప్రపంచమే కించబోతున్న మట్టి మనుషుల మహత్తర పోరాటం, లక్ష డప్పుల, వెయ్యి గొంతుల, మాదిగ హక్కుల ఏబిసిడి వర్గీకరణ సామాజిక దండోరా ద్వారానే సాధ్యమవుతుందని ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాజ్యంపై వర్గీకరణ దండోరా మానవ హక్కుల దండోర 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో 30 సంవత్సరాలుగా మా వాటా మాకు కావాలని అలుపెరుగని పోరాటం నడుపుతున్న మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చిన లక్ష డప్పుల వెయ్యి గొంతుల పోలికేక జయప్రదం చేయాలని వారు కోరారు. ఎస్సీ వర్గీకరణకై అందరం కలిసికట్టుగా హైదరాబాదుకు చేరుకుందాం మాదిగ - ఉపకులాల శక్తి చాటుదాం వర్గీకరణ సాధించుకుందాం భావితరాలకు



అభివృద్ధి ఫలాలు అందిద్దాం అని ఆశాభావం వ్యక్తం చేశారు. మాదిగ జేఏసీ నాయకులు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లాటి యాదయ్య, ఎమ్మార్పీఎస్ మంచాల మండల అధ్యక్షులు పల్నాటి సుధాకర్, వంగాల శ్రీకాంత్, స్టాలిన్ మాదిగ జర్నలిస్ట్ ఫోరంతో పాటు కార్యక్రమంలో కొంగర రావి, గుండె యాదగిరి, చెరుకూరి యాదయ్య, గుండె నరసింహ, గుండె రవీందర్, మంగళపల్లి మహేష్, కొడితే మైసయ్య, గుండె స్వామి, దండు రాములు, అండాలు, యాదమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు: ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, జనవరి 8 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్చెరు, రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్ల పరిధిలో పాత విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు డివిజన్లో పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ స్తంభాల స్థితిపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. పాడైపోయిన విద్యుత్ దీపాల స్థానంలో నూతన వాటిని బిగించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న వేసవికాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు నిధుల సమస్య ఏర్పడితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో



జిహెచ్ఎంసి విద్యుత్ విభాగం ఈ ఈ మల్లికార్జున్, డి ఈ లక్ష్మీ ప్రసన్న, ట్రాన్స్కో ఏడి సంజయ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన

**అశ్వారావుపేట, జనవరి 8 (నిఘా న్యూస్):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అశ్వారావుపేట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సమాజంలో రోడ్డు ప్రమాదాలు నివారణకు. పాటించాల్సిన నిబంధనలను ప్రజలలోకి తీసుకువెళ్తున్నామన్నారు. గత సంవత్సరం దేశవ్యాప్తంగా 5 లక్షల వరకు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అందులో లక్ష 50 వేల మంది ప్రాణాలను పోగొట్టుకున్నారు. మిగిలిన వారు అంగవైకల్యంతో బాధపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 50వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం



కూడా సామాజిక రుగ్మత అన్నారు. రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు రోడ్లను దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకొని. స్వీయ నియంత్రణ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీది రైతు వ్యతిరేక ప్రభుత్వం

- జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను విరమింపజేయాలి
- రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన, ధర్నా




**ఖమ్మం, జనవరి 8 (నిఘా న్యూస్):** వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే దిశగా పాలన సాగిస్తున్న మోడీది రైతు వ్యతిరేక ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన సబ్సిడీలను ఎత్తివేయడంతో పాటు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించాలని ప్రయత్నిస్తుందన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పంటలకు మద్దతు ధర ప్రకటించాలని 44 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహర దీక్షను ప్రభుత్వం ఉపసంహరింప జేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముందు వెంకటాయపాలెం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని ప్రకటించేందుకు హామీ ఇచ్చిందని కాని మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దొడ్డిదారిన నల్ల చట్టాల అమలుకు పూనుకుంటుందని హేమంతరావు తెలిపారు. నల్ల చట్టాల రద్దు, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం అమలు కోసం 44 రోజులుగా దీక్ష చేస్తున్న జగజిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను ఉపసంహరింపజేయాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని వెంటనే ప్రకటించాలని లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం ప్రకటించేంత వరకు ఆందోళన కొనసాగుతుందని ఆయన తెలిపారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్.కె.జానిమియా, కార్పొరేటర్ బి.జి క్లైమెంట్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు మిడికంటి వెంకటరెడ్డి, రామ్మూర్తి, తాటి వెంకటేశ్వరరావు, జాగర్లమూడి రంజిత్ కుమార్,పగడాల మల్లేష్, పుచ్చకాయల సుధాకర్, కూచిపూడి రవి, ఏనుగు గాంధీ,రైతు సంఘం నాయకులు యడ్లపల్లి శంకరయ్య, నల్లమోతు నర్సింహారావు, శ్రావణ్, మల్లికార్జున్ ఆనందరావు, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చొప్పదండి, జనవరి 8 (నిఘా న్యూస్):** కళ్యాణ లక్ష్మితో పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని అమ్మాయిల వివాహానికి భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి కింద ఆర్థిక సహాయం మంజూరు అయింది. గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి అందజేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, ఏపిఎం పవన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య పద్నాల రాజన్న, దోర్నాల శ్రీనివాసరెడ్డి, కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, పడతపల్లి కిషన్, గునుకొండ బాబు చందు కరుణాకర్ మధు, సతీష్ శంకర్ మ్యాక వినోద్ వేముల అంజి రామంచ రాజు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ కృష్ణ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి



**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 8 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి గౌరెల్లి గ్రామంలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పండుగల జయశ్రీ, కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డికి బీఎస్పీ, కాంగ్రెస్ నేతలు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1998లో ఈ వెంచర్ ఏర్పాటు చేశారని ఓఆర్ ఆర్ కి కిలోమీటర్ దూరంలో ఉండి కూడా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. దాదాపు ఆ వెంచర్ వేసి 30 సం కావస్తున్నా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు లేక కాలనీ వాసులు చాల ఇబ్బందులకు గురవుతున్నారు. కావున శ్రీకృష్ణ నగర్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వేయించగలరని మున్సిపల్ చైర్ పర్సన్ ను కోరినట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ మాజీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ అధ్యక్షులు చిత్రం కృష్ణ, కాంగ్రెస్ నాయకులు చెంచల ధన్ రాజ్, చెంచల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాల దాడి హేయమైన చర్య

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్, జనవరి 8 (నిఘా న్యూస్):** బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం శ్యామ ప్రసాద్ ముఖర్జీ భవన్ పై జరిగిన దాడిని ఖండించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఓ నలుగురు చిల్లర గాళ్ళని పార్టీ ఆఫీసు మీదికి పంపి పైశాచిక ఆనందం పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖబర్దార్. మీ ఉడత ఊపులకు భయపడేటోడు ఎవడు లేడిక్కడ. నీ మోసపు హామీలను అసమర్ధ పాలన నుండి ప్రజల దృష్టి మరలించడానికి నువ్వు చేస్తున్న చిల్లర రాజకీయాలను ఈ తెలంగాణ సమాజం గమనిస్తుంది. నువ్వు ఎన్ని వేషాలు వేసిన నిన్ను,కాంగ్రెస్ పార్టీని, నీ ప్రభుత్వాన్ని బిజెపి పార్టీ బొంద పెడుతుంది. ఇటువంటి హింసాత్మక చర్యలు ప్రజాస్వామ్య సమాజంలో ఆమోదయోగ్యంకాదని,కాంగ్రెస్‌నాయకత్వం, నిరాశను ఎత్తి చూపుతున్నాయని అన్నారు. ఈ సిగ్గుమాలిన ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వ్యూహాలకు బీజేపీ బెదరదు అని,ఇలాంటి రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటే బీజేపీ కూడా దీటుగా తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలను హెచ్చరించారు.

## జేపీసీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**జవహార్ నగర్, జనవరి 8 (నిఘా న్యూస్):** జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల విశ్వబ్రాహ్మణ సంఘాల జేఏసీ శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మారోజు సోమాచారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ విశ్వకర్మల వృత్తిలో సంభవిస్తున్న సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మను మాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు చారి, విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు బాషపల్లి రమేష్, చారి, మండల అధ్యక్షులు మారోజు రమేష్ బాబు, జవహర్ నగర్ ప్రధాన కార్యదర్శి కె కె చారి, జేపీసీ కోశాధికారి పారుపల్లి మల్లేష్ చారి, చంద్ర పురి కాలనీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, నగేష్ చారి, విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి ఇంచార్జ్ భైరవ చారి, చేతివృత్తుల సహకార సంఘం, అశోక్ చారి, విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామాచారి, శ్రీరామ్ నగర్ , మన మయ సంఘం అధ్యక్షులు కాసోజు రమేష్ చారి, భాగ్యనగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, ప్రచార కార్యదర్శి గాలయ్య చారి, సాగర్ చారి, యాదగిరి చారి, భాగ్యనగర్ కాలనీ విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి సర్వేశం చారి, విశ్వబ్రాహ్మణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మిత్ర బృందం చేయూత



**సిద్దిపేట, జనవరి 8 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని అంకిరెడ్డి పల్లి గ్రామ పరిధిలో ఉన్న ఊర చెరువులో పోకల నరసింహులు ప్రమాదవ శత్తు పడి మృతి చెందిన సంఘటన అతని మిత్ర బృందాని కలచివేసింది. బుధవారం మృతుని కుటుంబాన్ని, పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించే విదంగా భరోసానిచ్చి యాభై కోలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బడే కోల్ రమేష్, ఏరువాడి శివాజీ, గజవెల్లి సుదర్శనం, కుసుంబా శ్రీనివాస్, కరడపల్లి ప్రవీణ్, జాలిగామ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## సుందరకాండ పుస్తకావిష్కరణ



**సిద్దిపేట, జనవరి 8 (నిఘా న్యూస్):** శ్రీవాణి సాహిత్య పరిషత్, నాయి బ్రాహ్మణ సేవా సంఘము వారి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సుందరకాండ పుస్తకావిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్వాల్ చంద్రం, ఐత చంద్రయ్య సుందరకాండ పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులలో ఇంత ఉత్తమ భక్తుడు ఉండడం గర్వకారణమని అనారు. ఈ పుస్తక సమీక్షను వర్కోలు లక్ష్మయ్య అత్యద్భుతంగా చేసి అందరిని అలరింపజేశారు. పెందోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ పుస్తకానికి సంపాదకీయం రాయడం మహభాగ్యంగా భావిస్తున్నాని అన్నారు. శ్రీరాముని చరిత్రలో సుందరకాండ అత్యద్భుతమైన ఘట్టమని దానిని గానం చేయడం. మధురాతి మధురమైనది అని అన్నారు. అన్నల్ దాస్ రాములు పద్య రూపంలో చదివి వినిపించారు. కొండపర్తి ఆనందచారి రామాయణం, సుందరకాండ విశిష్టతను వివరించి ప్రేక్షకులను అలరింపజేశారు. అనంతరం నాయి బ్రాహ్మణలు శ్రీ సుందర కాడ సత్యనారాయణను ఘనంగా సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం



**పామర్రు, జనవరి 8 (నిఘా న్యూస్):** కృష్ణాజిల్లా, మొవ్వ మండలం, పామర్రు-కూచిపూడి ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి అయ్యంకి అడ్డరోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తున్న అయ్యంకి గ్రామానికి చెందిన పడమటి నాగరాజు (39), పడమటి పెద్ద మునేశ్వరావు (60) సంఘటన స్థలంలోనే మృతి చెందారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## మహా కుంభమేళాకు మరిన్ని ప్రత్యేక రైళ్లను నడపాలి

### సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ఉద్యమం: యామన్ సింగ్



**అంబర్ పేట, జనవరి 8 (నిఘా న్యూస్):** హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం ఉద్యమం చేపట్టేందుకు గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు నేతలు బుధవారం సనాతన హిందూ దేవాలయ పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో సనాతన దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుట్టి యాదగిరి యమన్ సింగ్ మాట్లాడుతూ మహా కుంభమేళలో కోట్లాది భక్తులు పాల్గొంటున్నారని, ప్రభుత్వం మరిన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏర్పాట్లు చేయడం జరుగుతుంది భక్తుల కోరిక మేరకు సనాతన దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర సహకార దర్శిగా జి.శంకర్, గ్రేటర్ హైదరాబాద్ సిటీ మహిళా అధ్యక్షురాలిగా బిచ్చల తులసి, జనరల్ సెక్రెటరీగా వడ్డేపల్లి శ్రీదేవిని నియమించారు. కేంద్ర ప్రభుత్వం మహా కుంభమేళా కోసం మరిన్ని ప్రత్యేక రైళ్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఒక చైర్మన్ పుట్టి యాదగిరి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షుడు యమన్ సింగ్ పాల్గొన్నారు.

# అన్నా రామచంద్రయ్యపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### టిడిపి బీసీ నాయకులు




**తిరుపతి, జనవరి 8 (నిఘా న్యూస్):** తిరుపతి జీవకోనలో వేలాది మందికి భూ పోరాటాల ద్వారా స్థలాలు ఇప్పించిన వ్యక్తి అన్నా రామచంద్రయ్య యాదవ్పై వైసిపి నాయకులు వాసు యాదవ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని, ఇకపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని రాజీవ్ నగర్ జీవకోన మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రఫీ హిందుస్తానీ టిడిపి బీసీ నాయకులు జగన్నాథం హెచ్చరించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులతో కలిసి రఫీ మాట్లాడారు. సత్యనారాయణపురం నుండి తిరుమల బైపాస్ రోడ్డును కలుపుతూ ఆగిపోయిన 100 మీటర్ల రోడ్డుకు ర్యాంపు వద్దని, రిజిస్టర్డ్ ల్యాండ్ కలిగి ఉన్న యాలమూరి శ్రీరాముల రెడ్డికి టిడిఆర్ బాండు ఇవ్వాలని, కోర్టులో స్టేను వెకేట్ చేయించుకొని పటిష్టమైన రోడ్డు నిర్మాణం చేయ్యాలని నగరపాలక సంస్థ అధికారులతో బాదిత ప్రజల తరపున అన్నా రామచంద్రయ్య యాదవ్ మాట్లాడితే దాన్ని వక్రీకరించి అభివృద్ధికి అన్నా రామచంద్రయ్య అడ్డుపడుతున్నారని తప్పుడు సంకేతాలు ప్రజలకు చేరేలా మీడియాలో మాట్లాడడం వైసిపి నాయకుల అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. జీవకోన ప్రజలకు మంచి రోడ్డు వస్తోందని అన్నా రామచంద్రయ్యకు చెందిన భూమిలో 15 అడుగులు రోడ్డుకు ఇచ్చారన్నారు. అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిపై రాజకీయంగా బురద చల్లడానికే వైసిపి వారు ప్రయత్నిస్తున్నారన్నారు. వైసిపి నాయకులు చెప్పినట్టుగా అంత అభివృద్ధి తిరుపతిలో జరిగి ఉంటే కూటమి అభ్యర్థికి ఆరణి శ్రీనివాసులకు 62 వేల మేజారిటి ఎలా వచ్చిందని, అభివృద్ధి జరగలేదు కాబట్టే వైసిపి పార్టీని ప్రజలు పక్కనబెట్టారన్నారు. తిరుపతి టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో ప్రజలు ఓటు వెయ్యనియ్యకుండా బయటి ప్రాంతాల నుంచి బస్సుల్లో జనాన్ని తీసుకోచ్చి ఓట్లు వేయించలేదా అని టిడిపి బిసి నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాధం ప్రశ్నించారు. ఇకనైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కోనంగి శ్రీరాములు, శేఖర్ యాదవ్, సుధాకర్, రామారావు, కోర్లగుంట ముని, చంద్రా యాదవ్ పాల్గొన్నారు.

# కృష్ణ కాలనీ పాఠశాలకు జిల్లా ఉత్తమ అవార్డు



**వరంగల్, జనవరి 8 (నిఘా న్యూస్):** విద్యా రంగాభివృద్ధికి విశేష కృషి చేసిన సంస్థలకు పురస్కారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో జిల్లా నుంచి ఒక్కో ఉత్తమ ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేసి ఎడ్యుకేషన్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ ను ఇచ్చారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నుంచి ఉత్తమ పాఠశాలగా స్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కృష్ణ కాలనీని ఎంపిక చేసి అవార్డును అందజేశారు. అవార్డును పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి గంప అశోక్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు సందీప్ కుమార్, డా,మస్నా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ ప్రీతి రెడ్డి ద్వారా అందుకున్నారు. నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తున్న వ్యక్తులు, సంస్థలను గుర్తించి, వారిని సన్మానించడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమం నోవాటెల్ హోటల్ లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాంతా బయోటెక్ ఎండి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యా రంగంలో వ్యక్తులు, సంస్థలు చేస్తున్న కృషిని గుర్తించి ఇలాంటి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమని కొనియాడారు. మన సంస్కృతిలో దేవాలయాలకు ఎంత ప్రాముఖ్యత ఇస్తామో, విద్యాలయాలకు కూడా అంతటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చదువు-సంస్కృతి అనేవి కవల పిల్లల్లాంటివని చెప్పారు. ఈ రెండింటికీ తగిన ప్రాముఖ్యత ఇస్తేనే అది నిజమైన విద్య అవుతుందని తెలిపారు. తల్లి ఒడిని తొలి బడిగా వరప్రసాద్ రెడ్డి అభివర్ణించారు. ఇక, పౌర సమాజాన్ని తయారు చేయడంలో గురువులు కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు. చదువుతో పాటు సంస్కారం నేర్పించి సమాజం, పట్ల అవగాహన కల్పించి, విద్యార్థులను సమగ్రమైన వ్యక్తులుగా తీర్చిదిద్దే బాధ్యతను వాళ్లు తీసుకుంటారని తెలిపారు. లక్ష్య సాధనలో విద్యార్థులు ఎప్పుడూ వెనకడుగు వేయకూడదని సూచించారు.

# మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్

### ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు పట్టికపై ఆరా



**నారాయణపేట, జనవరి 8 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలలో రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలను చివరగా ఏ అధికారి విజిట్ చేశారని హెచ్ఎం ను అడిగి తెలుసుకున్నారు. చివరగా ఎంపీడీఓ పాఠశాలను విజిట్ చేసినట్లు తెలుసుకున్న కలెక్టర్ విజిటర్ రిజిస్టర్ ను చూశారు. కానీ అందులో ఎంపీడీఓ విజిట్ చేసినట్లు సంతకం లేకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరైనా జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాఠశాల విజిట్ కు వస్తే వారితో రిజిస్టర్ లో సంతకాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్ టేస్ట్ రిజిస్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్, స్టూడెంట్ ఫుడ్ కమిటీ రిజిస్టర్, స్టాక్ రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం టేస్ట్ చేసిన తర్వాత భోజనం ఎలా ఉందో రిమార్క్ ను రిజిస్టర్ లో రాయాలన్నారు. గుడ్, యావరేజ్, నార్మల్ ఇలా మూడు రకాల అభిప్రాయాలను తప్పనిసరిగా రాస్తేనే మరుసటి రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటారని చెప్పారు. మెను పట్టికను చూశారు. 6వ తరగతి గదిలోకి వెళ్ళిన కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చోవడం చూసి విద్యార్థులకు సరిపడా బెంచీలు లేవా అని ప్రశ్నించారు. ఒక్కో తరగతిలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, తెలుగు, ఇంగ్లీష్ తరగతులను కంబైడ్ గా నిర్వహించడం వల్ల బెంచీలు సరిపోవడం లేదని హెచ్ ఎం తెలిపారు. అయితే ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంత మంది గైర్హాజరు అయ్యారో బోర్డు మీద రాయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# మార్కుల కొలమానంతో విద్యార్థులను చూడొద్దు

- టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
- ఘనంగా కేర్ మోడల్ హైస్కూల్ 32వ వార్షికోత్సవం






**హైదరాబాద్, జనవరి 8 (నిఘా న్యూస్):** తెలంగాణ, ఏపీలో విద్యార్థులను మార్కుల కొలమానంతో మాత్రమే చూడటం విద్యావ్యవస్థలో చెడు సంప్రదాయం ఉందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వారికి ఆసక్తి ఉన్న ఇతర అంశాలపై ప్రోత్సహించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్ 32వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం హాజరై మాట్లాడుతూ కేర్ మోడల్ హై స్కూల్ లో విద్యతో పాటు కల్చరల్ యాక్టివిటీస్, స్పోర్ట్స్, వివిధ రంగాల్లో విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడం గొప్ప విషయం అని కోదండరాం అన్నారు. తమ సంస్థ గత 32 సం.లుగా చదువు ఒక్కటే కాకుండా వాల్యూ ఎడ్యుకేషన్ మీద దృష్టి పెట్టమని పాఠశాల ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు. కేర్ మోడల్ లో చదుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు అందిపుచ్చే విధంగా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్స్, వెస్టన్, ఫోక్ డాన్సులతో అలరించారు. ఈ వార్షికోత్సవంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కమెండర్ ఎబి.భూషణ్, నల్లకుంట కార్పొరేటర్ అమృత, ప్రెసిడెంట్ డాక్టర్ ఆవుల రాంచందర్, టీచర్లు నిర్మల, వెన్నెల, శిరీష, విజయ లక్ష్మి, మన్సీ జైన్, కీర్తి, రజిని, నిర్మల, లత, లావణ్య పాల్గొన్నారు.

# పొగాకు కంది పంటలను పరిశీలించిన ఏవో కృష్ణయ్య



**బెల్లంకొండ, జనవరి 8 (నిఘా న్యూస్):** మండలంలోని కందిపాడు, చంద్రాజుపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కంది, పొగాకు పంటలను, వరి నారు మడులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య వరి నాటులో పాటించ వలసిన మెలకువలు తెలిపారు.వరి నారు మడిలో చీడ ముఖ్య పంట పొలంలో కి రాకుండా నాటుటకు ముందు క్లోర్ పైరిఫాస్ 2.5 మి లీ లీటర్ నీటికి చొప్పున నారు పై పిచికారీ చేయాలని,30 రోజులలోపు వయసుగల నారు నాటుట, పై పై నాటుట తద్వారా అధిక పిలకలు వచ్చుట, కుదురుకు 2-3 మొక్కలు చొప్పున చదరపు మీటర్లో 44 కుదుళ్ళు ఉండేలా మొక్కల సాంద్రత చూసుకోవాలని, నెలరోజులు దాటిన పైరు తలలు తృంచి నాటుట వలన మొవ్వ పురుగు ఆశించకుండా చూడవచ్చు, ప్రతి 2 మీటర్లకు కాలి బాటలు ఏర్పాటు చేయుట తద్వారా గాలి వెలుతురు తగిలేలా చూసుకొనుట, మొత్తం బాస్వరం ఎరువు ఎస్ఎస్ పి 100 నుండి 150 కేజీ లు ఎకరాకు చొప్పున ఆఖరి దుక్కిలో వేయుట తద్వారా గత పంట అవశేషాలు కుళ్ళి పంటకు ఉపయోగ పడుట జరుగునని, నాటుకు ముందు 25 కేజీల యూరియా, 25 కేజీల మ్యూరియేట్ ఆఫ్ పోటాష్ వేసుకోవాలని తెలిపినారు. రబి లేత కంది మొగ్గ పూతదశలో ఉన్నది చీడ పురుగులు ఆశించకుండా 5 శాతం వేపగింజల కాషాయం లేదా వేప నూనె పిచికారి చేయుట వలన తల్లి రెక్కల పురుగులు పైరుపై వాల కుండా, గుడ్డు దశల నిర్మూలన,లార్వ దశలు వృద్ధి చెందకుండా పంటను కాపాడుకోవచ్చు అని తెలిపారు.మారుక ఆకు చుట్టు పురుగు, శనగ పచ్చ పురుగు ఆశించినచో నివారణకు గాను స్పైనోశాడ్ 60 మి.లీ.ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించినారు. పొగాకులో ఆకు మచ్చ నివారణకు గాను జినెబ్, లేదా మాంకోజెబ్ ఎకరాకు 500 గ్రాములు చొప్పున పిచికారి చేసి నివారించుకోవాలని లేనియెడల ఆకు నాన్యత తగ్గుతుందని తెలిపారు. కందిలో వేరుకుల్లుడు తెగులు ఆశించి అక్కడక్కడా మొక్కలు వడలి ఎండిపోవుచున్నవి. వాటి నివారణకు గాను టి. విరిడి 2 కెజిలు, 90 కె జి ల పశువుల ఎరువు, 10 కె జి ల వేప పిండితో కలిపి చెట్టు నీడలో 10 రోజులు సీలింద్రం వృద్ధి చేసి సాళ్ళలో తేమ ఉన్నపుడు ఏద బెట్టు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలుడి.రజని, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.ప్రసాదరావు ,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల డిమాండ్లను పరిశీలిస్తాం

### ట్రస్మా కార్యవర్గ సమావేశంలో మంత్రి పొన్నం




**సంగారెడ్డి, జనవరి 8 (నిఘా న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పటాన్‌చెరులో జరిగిన ట్రస్మా రాష్ట్ర జనరల్ బాడీ సమావేశానికి మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యకు ఎంత ప్రాధాన్యత కుదుకొని ఉందని తెలిపారు. తెలంగాణలో 60 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నారని, నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వప్రైవేట్పాఠశాలలవిద్యార్థులభవిష్యత్తును రూపొందించడం లో దోహదపడతాయని తెలిపారు.ప్రైవేట్ సంస్థలు కేవలం వ్యాపార దృక్పథంతో పనిచేయడం కంటే భావి పౌరులను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య సహకారం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందన్నారు.విద్యా రంగాన్ని పెంపొందించడంలో ట్రస్మా చేస్తున్న కృషి మంచి పరిణామని పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల డిమాండ్‌లను, సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## అవకాశం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం

### బిజెపి పార్టీ ఆఫీస్ పై దాడి చేయడం దారుణం



**మద్దూర్, జనవరి 8 (నిఘా న్యూస్):** బీజేపీ పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ శ్రేణుల దాడి దారుణమని అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని ఉమ్మడి మద్దూరు మండల బీజేపీ మండల అధ్యక్షులు శంకర్ ఆరోపించారు. హైదరాబాద్ నాంపల్లి లోని బీజేపీ పార్టీ ఆఫీస్ పై శ్రేణుల దాడీ నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లోఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీసం మానవత్వం లేకుండ పక్కా ప్లానింగ్ తో పార్టీ ముఖ్య నేతలపై విచక్షణా రహింతంగా రక్తం చిందేలా దాడులు చేశారని వారికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మండల పార్టీ నేత వెంకటయ్య మాట్లాడుతూ రాజకీయంలో అధికారం కొద్దిరోజులేనని తెలంగాణా యూత్ కాంగ్రెస్ గూండాలకు మధహంకారం ఎక్కువై పార్టీ ఆఫీస్ పై దాడీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సమయం వచ్చినప్పుడు బీజేపీ పార్టీ వడ్డీతో సహా చెల్లిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ లీడర్లు రాజు గౌడ్ ,విజయ భాస్కర్ రెడ్డి, వెంకటయ్య, బర్ల రవికుమార్, శివరాజ్, భరత్, రాఘవేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ పోరు గర్జనను విజయవంతం చేయండి

### రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి

**వరంగల్, జనవరి 8 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో 19న వరంగల్ లో బీసీ మేధావుల పోరం ఆధ్వర్యంలో జరిగే ఓరుగల్లు బీసీ పోరు గర్జనను విజయవంతం చేయాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, ఎస్ ఎస్.బి.ఎం.జాతీయ అధ్యక్షుడు కొంగర అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలో జరిగిన బీసీ సంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ జనాభాలో 60 శాతంకు పైగా ఉన్న బీసీ కులాలకు ప్రాధాన్యత కల్పించకుండా అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, దేశవ్యాప్తంగా సమగ్ర జనగణన లో కుల గణను చేపట్టి జనాభా దామాష ప్రకారం రాజ్యాధికారంలో బీసీలకు వాటా కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బి ఎల్ ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఐతం నగేష్, నాయకులు పోలేపాక మల్లేశం, తోట జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**శ్రీకాళహస్తి, జనవరి 8 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న బాలికల వసతి గృహంలో బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మన మధుసూదన్ రావు మీడియాతో మాట్లాడుతూ కాళహస్తి పట్టణంలో గత ఐదు నెలలనిర్వహిస్తూ ఎంతోమంది నుంచి మెడికల్ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని వారు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం గ్రామాల చుట్టుపక్కల నుంచి బాలికలు చదువుల కోసం హాస్టల్లో ఉండటం ప్రభుత్వం అన్ని విధాలుగా హాస్టల్ విద్యార్థులకు సహాయం అందిస్తూ మెడికల్ అసోసియేషన్ తరపున బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు. గత కరోనా టైంలో మెడికల్ అసోసియేషన్ కరోనా టాబ్లెట్లు, మాస్కులు ఉచితంగా పంపిణీ చేశామని, రాబోయే రోజుల్లో మెడికల్ అసోసియేషన్ ముందుండి సేవా కార్యక్రమంలో పాల్గొంటామని అధ్యక్షులు మీడియాకు తెలిపారు. జిల్లా సెక్రెటరీ రాము గుప్తా జిల్లా ఉపాధ్యక్షులు అమరా జనార్ధన్ మెడికల్ షాప్ నందా మెడికల్ అసోసియేషన్ సెక్రెటరీ కొండేటి గోపాల్ ట్రెజరర్ కార్తీక్ రెడ్డి మెడికల్ కొండేటి చక్రపాణి ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధునిక వైద్య సేవలు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, జనవరి 8 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు ఆధునాతనమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలోని అమీర్ పేట్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి పొన్నం ప్రభాకర్ పర్యటించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్ తో కలియ తిరుగుతూ వివిధ వైద్య విభాగాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులతో నేరుగా మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో పది పడకలతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రోగుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్ మాట్లాడుతూ అమీర్ పేట్ సామాజిక ఆసుపత్రిలో 50 పడకలలో ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయని, ఆరోగ్య కేంద్రం స్థాయిని వంద పడకల ఆరోగ్య కేంద్రంగా పెంచాలని కోరారు. స్పందించిన మంత్రి ఉన్నత వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి త్వరలో ఆరోగ్య కేంద్రం స్థాయిని పెంచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో డాక్టర్లు వైద్య సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దూర శెట్టి, మత్తుమందు వైద్య నిపుణులు డాక్టర్ దశరథ్, ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష

**అధికారుల పని తీరుతోనే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం వస్తది**

**సమన్వయ సమావేశాల్లో జీహెచ్ఎంసీని భాగస్వాములను చేయండి**

**కమిటి చైర్మన్ ఎంపీ ఈటల రాజేందర్**





**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 8 (నిఘా న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అమలు పరుస్తూ బలహీనవర్గాల ప్రజలకు చేయూతనందించడంతో పాటు, జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించడమే కాకుండా సమస్యలను చర్చించడం వాటిని పరిష్కరించడానికి సమావేశమవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఆయన అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ వివేకానంద, అరికెపూడి గాంధి, మెంబరు సెక్రటరీ జిల్లా కలెక్టరు గౌతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ జిల్లాలోని అన్ని శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాల అమలును, పురోగతిన సమీక్షించారు. అధికారులు చేసే పనుల ద్వారా వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనే వ్యత్యాసం చూపకుండా ప్రజలకు సత్ఫలితాలు చేకూరేలా చూడాలన్నారు. తదుపరి జరిగే దశ సమావేశంలో జిహెచ్ఎంసి అధకారులను కూడా భాగస్వామ్యులను చేయాలని ఛైర్మన్ సూచంచారు. వనమహోత్సంలో జిల్లా వందశాతం లక్ష్యాలను సాధించామన్నారు. ఏలాంటి సమస్యలు ఉన్నా కలెక్టరు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైన నిధులకు, పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా అధకారులకు సూచించారు.

**100 డప్పులతో ప్రారంభమైన మేము...**

## లక్ష డప్పులతో హైదరాబాద్‌కు వస్తాం

- ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ
- ఎస్సీ వర్గీకరణను ఎవరు ఆపలేరు మంద కృష్ణ మాదిగ
- వర్గీకరణ వ్యతిరేకుల గుండెల్లో దడ పుట్టిస్తాం
- ఉద్యోగాల కేటాయింపుల్లో అన్యాయమైతున్న మాదిగలు



**హైదరాబాద్, జనవరి 8 (నిఘా న్యూస్):** వంద డప్పులతో గ్రామాలకు వెళుతున్నాం, లక్ష డప్పులతో హైదరాబాద్‌కు వస్తాం, డప్పులతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిస్తామని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలం కాదని ఆయన స్పష్టం చేశారు. వేల గొంతులు లక్ష డప్పుల కార్యాక్రమాన్ని విజయవంతం చేయడం కోసం మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం నుంచి బషీర్‌బాగ్ బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వరకు పది జిల్లాల రథయాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి మందకృష్ణ మాదిగ ప్రారంభించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ డప్పు వాయించి ప్రచార రథాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 30ఏళ్ల ఉద్యమానికి 30 రోజుల సమయాన్ని కళాకారులంతా కేటాయించి ప్రజలలోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. వంద డప్పులతో ప్రజల్లోకి వెళుతున్నామని, ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో హైదరాబాద్‌కు తిరిగి వస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులకు డప్పులతోనే దీటైన సమాధానం చెబుతామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో మాల సామాజిక వర్గానికి చెందిన నాయకుల ప్రభావం ఎక్కువగా ఉందని, వారు వర్గీకరణకు అడ్డుతగులుతున్నారని ఆరోపించారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లో వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి దానిని ఎందుకు అమలు చేయడం లేదని మంద కృష్ణ మాదిగ ప్రశ్నించారు.

**ఉద్యోగాల కోసం కాకుండా...**

# ఉద్యోగాలు సృష్టించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

**జిల్లా ట్రస్మా సమావేశంలో**

**రిటైర్డ్ ఐఏఎస్ జనార్దన్ రెడ్డి**




**మేడ్చల్, జనవరి 8(నిఘా న్యూస్):** నాణ్యమైన విద్యతోపాటు, వృత్తి నైపుణ్యతను పెంపొందించే విధంగా విద్యా విధానం కొనసాగాల్సిన అవసరం ఉందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, పూర్వ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం గుండ్ల పోచంపల్లిలో జరిగిన ట్రస్మ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం(ట్రస్మా) అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూర్వపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న 30 సంవత్సరాలలో మన దేశాన్ని ప్రపంచ దేశాలలో మొట్ట మొదటి స్థానము ఉండేటట్లుగా తీర్చిదిద్దడానికి పాఠశాల స్థాయిలోనే బీజం పడాల్సిన అవసరం ఉందన్నారు. నేడు వృత్తి పరమైన పనులు చేసేందుకు మన దేశానికి బీహార్ నుంచి కూలీలు ఎలా అయితే వస్తున్నారో, రానున్న రోజులలో ప్రపంచంలోని ప్రతి దేశానికి మన పౌరులు అవసరం ఉంటుందని తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు వృత్తి నైపుణ్యతను కలిగినటువంటి విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడలేని విధంగా మన దేశంలో యువత 60శాతం కంటే ఎక్కువగా ఉందని ఇది సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇంగ్లీష్ విద్య నేర్చుకోవడం అవసరమే అయినప్పటికీ మాతృభాషను మర్చిపోవడం భావ్యం కాదన్నారు. తాను విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల స్థితిగతులపై అధ్యాయం చేసిన అంశాలను గుర్తు చేసుకున్నారు. ఇంగ్లీష్ బోధన క్లిష్టతను సమస్యలను గుర్తించి రెండు భాషల్లో పుస్తకాలు ఉండాలన్న ఆలోచనతోనే తెలుగు అకాడమీ పుస్తకాలలో రెండు భాషలను ముద్రించామని గుర్తు చేసుకున్నారు. మన మాతృభాషతో పాటు జర్మనీ, జపనీస్ ఇతర ఫారిన్ లాంగ్వేజెస్ నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లీడ్ ఇండియా 2020 ఆచార్య ఎన్‌బి సుదర్శన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం కలలు కన్నట్టుగా ప్రతి విద్యార్థిని సైంటిస్ట్‌గా తయారు చేయాలని, తధానుగుణంగా పాఠశాలను తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులను వంద శాతం ఉద్యోగిగా కాకుండా, ఉద్యోగాల సృష్టికర్తలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే.అనిల్ కుమార్, కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, అసోసియేషన్ ఫౌండర్ కందాల పాపి రెడ్డి,అధికార ప్రతినిధి లయన్ సి.రామచందర్, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన ప్రతినిధులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర సెక్రటరీ, మీడియా సెల్ కన్వీనర్, మేడ్చల్ జిల్లా ట్రెజరర్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి కబ్జాలను పరిశీలించిన హైడ్రా కమీషనర్

**జంట కార్పొరేషన్ లో హైడ్రాధికారుల పర్యటన**

**కూల్చివేతలు చేయాలని సూచించిన హైడ్రా కమిషనర్**



**మేడిపల్లి, జనవరి 8 (నిఘా న్యూస్):** మేడిపల్లి జంట కార్పొరేషన్‌లలో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ పర్యటించారు. మేడిపల్లి మండలంలోని చెరువుల్లో అక్రమంగా చేపట్టిన ఆక్రమ నిర్మాణాలపై హైడ్రా దృష్టి పెట్టడం జరిగింది. మేడిపల్లి మండల పరిధిలోని జంట కార్పొరేషన్ లలో చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలపై పలు ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్థానిక అధికారులతో కలసి పర్యటించారు. దీంతో అక్రమార్కుల గుండెల్లో గుబులు మొదలైంది. ఏమి కూల్చివేస్తారోనని స్థానికంగా చర్చించుకుంటున్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచర్ల చింతల చెరువు వద్ద సర్వే నంబర్ 57 లో జరుగుతున్న అక్రమణాలపై కొత్త కిషోర్ గౌడ్, కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేయడంతో చింతల చెరువు పరిసరాలను, బఫర్ జోన్‌లను వారు పరిశీలించారు. అక్రమ కట్టడాలపై సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ లోని పార్క్ స్థలాన్ని గతంలో అమరావతి క్యాటరర్స్ కబ్జా చేసి ఇల్లు నిర్మాణం చేయడం జరిగింది. రోడ్డును కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మాణం, పక్కనే ప్రభుత్వ స్థలం కబ్జాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో స్థానిక ఎమ్మార్వో హసీనా, పీర్జాదిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సుకన్య ప్రభుత్వ అధికారులతో కలిసి స్థానికుల సమక్షంలో కబ్జా ప్రాంతాలను హైడ్రా కమీషనర్ పరిశీంచారు. ప్రభుత్వ పార్క్ స్థలానికి ఎల్ఆర్ఎస్ అప్రువల్ ఎలా ఇచ్చారని, ఇంటి నిర్మాణానికి మున్సిపల్ పర్మిషన్ ఎలా ఇచ్చారు, తదితర అంశాలపై అధికారులను ప్రశ్నించారు. రోడ్డును ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడను, గేటును తొలగించాలని అధికారులను ఆదేశించారు. పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మించిన ఇండ్లను వాటి అనుమతులను పరిశీలిస్తామని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంసీ మేయర్ తోటకు అజయ్ యాదవ్, ఇరిగేషన్ ఏఈ పరమేష్, ఆర్ ఐ లు రాకేష్, సత్యనారాయణ సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## హెచ్ఎంపీవీ వైరస్... కరోనా అంత ప్రమాదకరం కాదు

**భయాందోళన చెందాల్సిన అవసరం లేదు**

**ఉప్పల్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. సౌశిల్య రాణి**



**ఉప్పల్, జనవరి 8 (నిఘా న్యూస్):** మెటానిమో వైరస్ (హెచ్ఎంపీవీ) కరోనా అంత ప్రమాదకరం కాదని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌశిల్య రాణి పేర్కొన్నారు. ఇది సాధారణ ఇన్ ఫ్లూయెంజా మాత్రమేనని అన్నారు. అయితే, త్వరితగతిన వ్యాప్తిచెందే ఇలాంటి వైరస్ల పట్ల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇది సాధారణ ఇన్ ఫ్లూయెంజా మాత్రమేనని పేర్కొన్నారు. డిసెంబర్, జనవరి నెలల్లో ఫ్లూ వైరస్ వృద్ధి చెందడంతో జ్వరాలు, సీజనల్ వ్యాధులు ఎక్కువగా నమోదవుతాయని తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ కొత్తది కాదని, దీనిని 2001లోనే సైంటిస్టులు గుర్తించారని చెప్పారు. హెచ్ఎంపీవీ వైరస్ నాలుగు నుంచి ఏడు రోజుల్లో తగ్గిపోతుందని, అనవసర భయాలు వద్దని, ముందు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాస్కులు వాడటంతో పాటు చేతులు తరచూ శుభ్రం చేసుకోవాలని స్పష్టం చేశారు. హెచ్ఎం పీవీ వైరస్ సోకకుండా చిన్నపిల్లలు వృద్ధులు, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అనవసరమైన యాంటీబయాటిక్స్ మందులు వాడకుండా, వైద్యుల పర్యవేక్షణలో సింప్రమాటిక్, సపోర్టివ్ ట్రీట్మెంట్ పొందాలన్నారు. సొంత వైద్యం కాకుండా డాక్టర్లను సంప్రదించి, ట్రీట్మెంట్ తీసుకోవాలన్నారు .

## బడ్జెట్ స్కూల్స్ కి భరోసా ఇచ్చిన మంత్రి తుమ్మల

- ట్రస్మా రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం
- ట్రస్మా కు అండగా ఉండటం నా బాధ్యత
- హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



**కుత్బుల్లాపూర్, జనవరి 8 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రాస్మా) రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, పెద్దపల్లి వికలాంగుల కో ఆపరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కేజీ టు పీజీ కన్వీనర్ మువ్వ శ్రీనివాస్, టిపి జే ఏం ఏ వీరారెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సంజీవరావు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో ట్రస్మా ముఖ్య సలహాదారుడిగా యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఐ వి రమణారావు, కోశాధికారిగా ఎస్. జయసింహా గౌడ్ లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల సంఘం ఇంత బలంగా ఉన్నదంటేనే తమకు సమస్యలు ఉన్నట్లు అర్థం అవుతుందని, మీ బడ్జెట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బడ్జెట్ స్కూల్స్‌కి బరోసా నిచ్చారు. ట్రస్మా పుట్టింది ఖమ్మంలో అని గర్వంగా చెప్పుకుంటున్నానని, అందుకోసం ట్రస్మాకు వెన్ను దన్నుగా ఉండటం నా భాద్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంకు చెందిన దివంగత ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషు కుమార్ ను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గుర్తు చేసుకున్నారు. తదనంతరం కొలను హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాల సమస్యలు తనకు తెలుసునని తాను ఎల్లప్పుడూ ప్రయివేటు పాఠశాల యాజమాన్యలకు అండగా ఉంటానన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ట్రాస్మా రాష్ట్ర కమిటీతో త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన ట్రస్మా పిఎస్టీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకత్వం భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## మధ్యాహ్న భోజన బియ్యం అమ్మకం

**ప్రధాన ఉపాధ్యాయుడికి తెలిసే అమ్ముతున్నారని ఆరోపణ**

**కంగ్టి పాఠశాల చైర్మన్ భారతి**



**కంగ్టి, జనవరి 8(నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో గల హై స్కూల్‌లో మధ్యాహ్నం భోజనానికి సంబందించిన ప్రభుత్వ బియ్యాన్ని వంట మనుషులు బయట అమ్ముకుంటున్నట్లు స్కూల్ చైర్మన్ భారతి బాయి తెలిపారు. 20 కిలోల బియ్యాన్ని అధికంగా తీస్తూ రిజిస్టర్‌లో తప్పుగా చూపిస్తున్నారని అన్నారు. బుధవారం స్కూల్ వెనక భాగం నుండి బియ్యని తరలుస్తుండగా పట్టుకున్నట్లు ఆమె తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యాలు యశ్వత్ కు తెలిసిన పట్టించుకువడం లేదన్నారు. అయన హస్తం కూడా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం కూడా పెట్టడం లేదన్నారు. మధ్యాహ్నం భోజనంలో పురుగులు, వెంట్రుకలు వచ్చినా ప్రిన్సిపాల్ చూసి చూడనట్లు ఉంటున్నారని ఆమె పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రధానోపాధయులపై వంట చేసే వారిపైన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలల్లో.. బోగస్ టీచర్ల భరతం పట్టండి

- పదవ తరగతి ఫీజు 700 ఉంటే 2500లు వసూలు చేస్తున్న వైనం
- అదేమంటే డిఇఓకు లంచాలు ఇవ్వాలని చెబుతున్న యాజమాన్యాలు
- ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి
- ఎంఈఓకు వినతి పత్రం అందజేసిన బీసీ విద్యార్థి సంఘం




**నార్కట్ పల్లి, జనవరి 8(నిఘా న్యూస్):** నార్కట్ పల్లి విద్యార్థుల సమస్యల పైన నార్కట్ పల్లి ఎంఈఓ నరసింహ చారికి వినతి పత్రం అందించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ మాట్లాడుతూ ఇయర్ ఎండింగ్ పరీక్షల టైంలో విద్యార్థులను ఫీజుల పేరుతో ప్రవేట్ స్కూల్ యజమాన్యం రక్తం తాగుతున్నరు టెన్త్ క్లాస్ ఎగ్జామ్ ఫీజు 125ఉంటే విద్యార్థుల వద్ద నుంచి 2500 వసూలుచేస్తున్నారు. నార్కట్పల్లి బీసీ హాస్టల్ దగ్గర ఉన్న ఒక స్కూల్ 2500 ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే, డిఇఓ కి 150ఇవ్వాలి ఎంఈఓకి 50 రూపాయలు ఇవ్వాలి విద్యార్థి జిరాక్స్ ఫోటో ఇతర ఖర్చులు 700 అని 2500 ఫీజు వసూలు చేస్తున్నాం అని విద్యార్థుల రక్తం తాగుతున్నారు. ఫీజులు కట్టలేదని ఎండలో నిలబెడుతున్నారు. ప్రవేట్ స్కూల్ యజమాన్యం 30 మంది ఉండాల్సినటువంటి తరగతి గదిలో 70 - 80 మంది విద్యార్థులను ఉంచుతున్నారు. టాయిలెట్స్ లేవు శానిటైజర్ సర్టిఫికెట్ లేదు, ఫైర్ సర్టిఫికెట్ లేదు ఆయన యదేచ్ఛగా స్కూల్ నడుపుతున్నారు. అధికారులను అడుగుతే అలాంటి వాటిని గుర్తిస్తామని తప్పుకుంటున్నారు. సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం విద్యను వ్యాపారం చేయొద్దన్న ప్రవేట్ విద్యాసంస్థలు ఆ ఉత్తర్వులను పెడచెవ్విన పెట్టి ట్యూషన్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, డొనేషన్ ఫీజు, బుక్స్ ఫీజు, బస్సు ఫీజు, అని అధిక ఫీజులతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారు. టెట్టు క్వాలిఫై కానీ టీచర్లతో టీచింగ్ చేయిస్తున్నారు. వ్యాలిడిటీ అయిపోయినటువంటి స్కూల్ బస్సులు నడిపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. ప్రైవేట్ స్కూల్ యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు సప్పులు తెచ్చి ఆత్మహత్యలు చేసుకుని ఫీజులు కడుతుంటే ప్రభుత్వ నాయకులు స్పందిస్తలేరు 2005లో హైకోర్టు ఫీజు నియంత్రణ చట్టం తీసుకొస్తే జీవోను అమల్లోకి తెస్తలేరు ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి తేవాలి ప్రవేట్ స్కూల్ లపై ఒక కమిటీ వేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి అధిక ఫీజులపై ఒక ట్రోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలి. విద్యార్థుల అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ వారం రోజుల్లో అలాంటి స్కూల్ లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, భాస్కర్, మల్లారెడ్డి, సుధీర్, రామన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కొండపోచమ్మ కాలువ నుండి...**

## నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి, జనవరి 8(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ప్రతి ఏకరాకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం కొండపోచమ్మ నుండి యం తుర్కపల్లి కాల్వ ద్వారా సాగు నీటిని విడుదల చేసిన సందర్భంగా రైతులతో కలిసి నీటిలో పూలుచల్లి ప్రత్యేక పూజలు చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలం పల్లెపాడు వద్ద ఆగి ఉన్న 5 కిమీ కాల్వ పనులు పూర్థి చేయించి కొండపోచమ్మ నుండి ఎం. తుర్కపల్లి కాల్వ ద్వారా వడపర్తి, అనంతారం, తాజ్ పూర్, హన్మపురం, భువనగిరి చెరువులు వడపర్తి కత్వ నుండి భువనగిరి మండలంలోని గ్రామాలకు, బీబినగర్ చెరువుకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో కలిసి నీటిలో పూలుచల్లి ప్రత్యేక పూజలు చేశారు. నీటిని విడుదల చేయటంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత పాలకుల వైఫల్యంతో రైతులు నష్టపోయరని అన్నారు. రైతులతో అధికారులతో మాట్లాడి సమిష్టి కృషి తో ఈ రోజు కాల్వ పనులు పూర్థి అయ్యాయని అన్నారు. 5 కిమీ ఆగి ఉన్న కాల్వను 10రోజుల్లో పూర్థి చేసామని గత పాలకులు పది ఏండ్లు అయినా పూర్తి చేయలేదని అన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com